పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 82 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 23-6-2026 పేజీలు 12 వేల 5/-

# కలిసి కదిలారు!

## కిషన్‌రెడ్డితో వెళ్లి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన సీఎం రేవంత్

**హైదరాబాద్ మెట్రో రుణంపై చర్చించేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్న కిషన్‌రెడ్డి**

**రెండు గంటల పాటు సాగిన సమావేశం**

**కష్టపడి జపాన్ రుణం సాధించామన్న సీఎం**

**కేంద్ర సంస్థ రుణ బదిలీ ఆపేసిందని వెల్లడి**

**చర్చలు సానుకూలమన్న సీఎం రేవంత్**

**నేడు పట్టణాభివృద్ధి మంత్రి ఖట్టర్‌తో భేటీ**

**నేటి భేటీకి కూడా ఇద్దరూ కలిసి హాజరు**

**రుణం, రెండో దశపై స్పష్టతకు అవకాశం**



**న్యూఢిల్లీ, జూన్ 22 మీడియా టుడే**

తెలంగాణ రాజకీయాల్లో సోమవారం అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. హైదరాబాద్ మెట్రో రుణం బదిలీపై కొద్ది రోజులుగా పరస్పర విమర్శలు చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సమస్యపై కలిసికట్టుగా కదిలారు. సోమవారం రాత్రి కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో దాదాపు రెండు గంటలపాటు సమావేశమయ్యారు. ఈ సమావేశం అపాయింట్మెంట్ కూడా సికింద్రాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డే తీసుకున్నారు. మొత్తం మీద సమావేశం సానుకూలంగా సాగిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మెట్రో రుణం బదిలీ, రెండో దశ విస్తరణ.. ఈ రెండు అంశాలపై ఇద్దరు నేతలు మంగళవారం పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశం కానున్నారు. మంగళవారం ఉదయం పదిన్నర గంటలకు సమావేశం ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశను స్వాధీనం చేసుకోవడంలో కీలకమైన కొత్త రుణం మంజూరుపై మంగళవారం సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ స్వాధీనం కోసం రాష్ట్రానికి రావాల్సిన రుణాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆపేశారని, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్ఎఫ్‌సీ) ఖాతాలో జమయిన రూ.13,600 కోట్లను రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వకుండా నిలిపివేయించారని గత వారం సీఎం రేవంత్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ప్రాజెక్టులను ఆపే సంస్కృతి బీజేపీకి లేదని, కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ భేటీకి తాను కూడా వస్తానని కిషన్‌రెడ్డి బదులిచ్చారు. ఈ నేపథ్యంలో మెట్రో అంశంపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ రెండుసార్లు లేఖలు రాశారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రులను కలిసేందుకు ముఖ్యమంత్రి ఆదివారం రాత్రి ఢిల్లీకి రాగా, కిషన్‌రెడ్డి రైల్వే మంత్రి అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. సోమవారం సాయంత్రం రైల్వే భవన్‌లో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం రేవంత్ భేటీ ఖరారు కాగా, ఈ సమావేశంలో కిషన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8:30 వరకు దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ స్వాధీనం కోసం రావాల్సిన ఐఆర్ఎఫ్‌సీ రుణంపై అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. మెట్రో మొదటి దశ స్వాధీనం కోసం ఎల్ అండ్ టీ తమ ప్రభుత్వ ఒప్పందంతో పాటు భవిష్యత్తులో మెట్రో విస్తరణపై తమ ప్రభుత్వ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. మొదటి దశను స్వాధీనం చేసుకోవాలంటే ఎల్ అండ్ టీ సంస్థ బ్యాంకుల నుంచి తెచ్చుకున్న అప్పును తమ ప్రభుత్వం తీర్చాల్సి ఉంటుందని చెప్పారు.

# ఇరాన్ చమురుపై ఆంక్షల ఎత్తివేత

**అమెరికా ఆర్థిక శాఖ ఉత్తర్వులు**

**ఇరాన్ మా మొక్కజొన్న కొంటే నిధులపైన ఉన్న ఆంక్షలను కూడా తొలగిస్తాం: వాన్స్**

**హోర్ముజ్ సమాచారం ఇచ్చిపుచ్చుకుందాం**

**చర్చల్లో అమెరికా-ఇరాన్ అంగీకారం**



**బర్గెన్‌స్టాక్, జూన్ 22: మీడియా టుడే**

ఇరాన్ చమురు విక్రయాలు, ఎగుమతులపై ఉన్న ఆంక్షలను అమెరికా ఎత్తివేసింది. ఈ మేరకు అమెరికా ఆర్థిక శాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే ఆగస్టు 21వ తేదీ వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. ఇరాన్ అమెరికా నుంచి సోయా, మొక్కజొన్నను కొనుగోలు చేస్తే.. విదేశాల్లోని ఇరాన్ నిధులపై ఉన్న ఆంక్షలను కూడా ఎత్తివేస్తామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మరోవైపు, కీలకమైన హోర్ముజ్ జలసంధి విషయంలో సమాచారాన్ని నేరుగా ఇచ్చిపుచ్చుకునేందుకు అమెరికా-ఇరాన్ తొలిసారి అంగీకరించాయి. సమాచార లోపం వల్ల ఈ ప్రాంతంలో తరచూ ఉద్రిక్తతలు నెలకొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో ఆది, సోమవారాల్లో జరిగిన ముఖాముఖి చర్చల్లో పలు కీలక నిర్ణయాలు తీసున్నట్లు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్, ఖతార్ సోమవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ అవగాహన ఒప్పందం (ఎంవోయూ)లోని పేరా 5ను అనుసరించి ఈ సమాచారం వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపాయి. పేరా 5 ప్రకారం హోర్ముజ్ జలసంధిలో 60 రోజులపాటు వాణిజ్య నౌకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణించేందుకు ఇరాన్ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. లెబనాన్ విషయంలో కూడా చర్చల్లో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. లెబనాన్‌లో ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య ఘర్షణలను నివారించేందుకు ఒక 'ఘర్షణ నివారణ సెల్'ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రెండు రోజుల చర్చలు ఫలవంతమయ్యాయని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘే సోమవారం తెలిపారు. కాగా, తాను చెప్పినట్లు ఇజ్రాయెల్ వింటుందన్న ట్రంప్ ప్రకటనను ఆ దేశ ప్రధాని నెతన్యాహు ఖండించారు.

### సాదాబైనామా దరఖాస్తుల్లో
# వేగం పెంచాలి

**జిల్లాకు ఒక మండలంలో భూభారతి అమలు**

**అధికారులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి ఆదేశాలు**



**హైదరాబాద్, జూన్ 22 మీడియా టుడే**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై సోమవారం అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తుల్లో ఇప్పటి వరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వివరించారు. మిగిలిన దరఖాస్తుదారులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. ఆ తరువాత 30 రోజుల్లో గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తుదారుల సమస్య పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూభారతి చట్టం అమల్లోకి వచ్చాక ఇప్పటి వరకు 3.65 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ భూముల క్రయ విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వివరించారు. తొలి దశలో అమలు చేసిన ఐదు మండలాల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. రెండో దశలో ప్రతి జిల్లాలో ఒక మండలంలో భూభారతిని అమలు చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

# కోచింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం..

**15మంది ఆహుతి**

**మృతుల్లో 13మంది యానిమేషన్ చదివే విద్యార్థులే**

**ప్రమాద సమయంలో కోచింగ్ సెంటర్‌లో 30మంది!**

**తమను కాపాడాలని ఇళ్లకు ఫోన్ చేసి వేడుకోలు**

**13 మంది విద్యార్థులను కాపాడామన్న అధికారులు**

**ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో ఘటన**

**రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మోదీ**




**లఖ్‌నవూ, జూన్ 22: మీడియా టుడే**


చుట్టూ ఎగిసిపడుతున్న మంటలు.. దట్టంగా కమ్ముకున్న పొగ.. ఎటూ పారిపోలేని పరిస్థితుల్లో ప్రాణ భయంతో పిల్లల హాహాకారాలు.. బాత్రూంలో దాక్కొంటే ప్రాణాలు దక్కుతాయేమోనని ఒకరు.. డ్రైనేజీ పైపులను పట్టుకొని కిందికి జారితే బతుకుతామేమో అని ఇంకొకరు.. మంటల్లో కాలిపోతామన్న భయంలో కిందికి దూకేసినవాళ్లొకరు.. అంతా భీతావహం. ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో సోమవారం సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం 13 మంది విద్యార్థులు సహా మొత్తం 15మందిని బలిగొంది. అలీగంజ్ ప్రాంతంలో ఉన్న ఓ మూడంతస్తుల భవనంలో మధ్యాహ్నం 3గంటల సమయంలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో మూడంతస్తుల భవనం పూర్తిగా కాలిపోయి మసిబొగ్గులా మారింది. ఈ భవనం పైన అంతస్తులో యానిమేషన్ కోచింగ్ సెంటర్ ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ సెంటర్‌లో దాదాపు 30మంది దాకా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 13మంది విద్యార్థులు సజీవ దహనమయ్యారు. ఐదుగురికి గాయాలయ్యాయి. మరో, 13మంది విద్యార్థులను కాపాడినట్లు అధికారులు తెలిపారు. యానిమేషన్ కోచింగ్ సెంటర్లో ఉన్న పిల్లలు టాయిలెట్‌లో దాక్కొని తమ ప్రాణాలను కాపాడుకోవాలని ప్రయత్నించారు. కొంతమంది డ్రైనేజీ పైపులను పట్టుకొని దిగడానికి ప్రయత్నం చేశారు. తమ తల్లిదండ్రులకు ఫోన్లు చేసి తమను ఎలాగైనా కాపాడాలని గుండలవిసేలా రోదించారు. కింది అతస్తుల్లో ఉన్నవారిలో కొందరు ప్రాణాలను కాపాడుకోవడం భవనం నుంచి దూకిన వీడియోలు వైరల్ అయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న జంతువుల దుకాణంలో ఉన్న పలు జంతువులు, పక్షులు మంటల్లో కాలిపోయాయి. 14అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను ఆర్పివేశాయి. అయితే, అప్పటికే భవనం అంతా కాలిపోయింది. అగ్నిమాపక యంత్రాలు ఆలస్యంగా వచ్చాయని స్థానికులు ఆరోపించారు. అధికారులు వచ్చేలోపే తాము వేగంగా స్పందించి కొంతమందిని కాపాడినట్లు చెప్పారు. అగ్ని ప్రమాదానికి కారణం ఏంటనే దానిపై స్పష్టత లేదు. దీనిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు యూపీ డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్ చెప్పారు. అగ్ని ప్రమాదంపై ప్రధాని మోదీ స్పందించారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడినవారికి రూ.50వేలు ఇస్తామన్నారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తన అలీగఢ్ పర్యటనను రద్దు చేసుకుని లఖ్‌నవూ చేరుకున్నారు. రాహుల్ గాంధీ తదితర నేతలు కూడా ఈ ప్రమాదంపై స్పందించారు. మృతుల కుటుంబాల పట్ల సానుభూతి ప్రకటించారు.

# టీఎంసీ చీఫ్‌గా మమత తొలగింపు

**అభిషేక్ బెనర్జీ సస్పెన్షన్**

**కొత్త ఛైర్‌పర్సన్‌గా అరుప్ రాయ్.. రెబల్స్ ప్రకటన**






**కోల్‌కతా, జూన్ 22: మీడియా టుడే**

తృణమూల్ కాంగ్రెస్‌లో అంతర్గత సంక్షోభం మరింతగా ముదిరింది. మమతా బెనర్జీని టీఎంసీ పార్టీ అధ్యక్షురాలి పదవి నుంచి తొలగిస్తున్నట్టు సోమవారం రెబల్ ఎమ్మెల్యేల వర్గం ప్రకటించింది.

సీనియర్ ఎమ్మెల్యే అరుప్ రాయ్‌ను ఛైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నట్టు తెలిపింది. తృణమూల్ కాంగ్రెస్‌ను 1998లో మమతనే స్థాపించారు. అయితే, ఇటీవలి ఎమ్మెల్యేల తిరుగుబాటు నేపథ్యంలో తమదే 'నిజమైన తృణమూల్ కాంగ్రెస్' అని ప్రతిపక్షనేత రితబ్రత బెనర్జీ ఆధ్వర్యంలోని రెబల్స్ ప్రకటించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి మమత మేనల్లుడు, ఎంపీ.. అభిషేక్ బెనర్జీని సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. సమాంతర పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించారు. న్యూటౌన్‌లోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో సమావేశమైన రెబల్ ఎమ్మెల్యేలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో తలెత్తిన 'రాజ్యాంగ సంక్షోభా'న్ని పరిష్కరించడానికే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు రితబ్రత బెనర్జీ తెలిపారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పార్టీ జాతీయ వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు.

# కుట్రలు పన్నే పార్టీలున్నాయి జాగ్రత్త

- ప్రతి అంశాన్నీ రాజకీయం చేస్తున్నాయి - మరింత అప్రమత్తంగా ఉండండి
- కులం, మతం రంగులు పులుముతూ ప్రజల్లో విద్వేషాలు రగిలిస్తున్నాయి
- ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం - ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- అర్జీలకు మానవీయ కోణంలో పరిష్కారం- ప్రజలతో సౌమ్యంగా మాట్లాడండి
- అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం



**అమరావతి, జూన్ 22 మీడియా టుడే**

'రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయు. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. పలు సంఘటనలకు కులం, మతం రంగులు పులుముతూ ప్రజల్లో విద్వేషాలు రగిలిస్తున్నాయి. ఫేక్ ప్రచారాలతో అధికారులను, ఉద్యోగులను బద్నాం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వాటిపై మరింత అప్రమత్తంగా ఉండాలి' అని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఇటీవల మానసిక సమస్యల కారణంగా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని సీఎం పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి వాటికి అలవాటుపడి తప్పుదారి పడుతున్నారన్నారు. పాత కేసులను పరిష్కరిస్తున్నామని, 2019లో జరిగిన కొన్ని నేరాలను ట్రేస్ చేసి పట్టుకుంటున్నామని తెలిపారు. శిక్షలు కూడా పడుతున్నాయన్నారు. ఇలాంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తప్పు చేసినవాడెవడూ తప్పించుకోలేదన్నారు. వాహనాల నంబరు ప్లేట్ల విషయంలో నిబంధనలు పక్కాగా పాటించాల్సిందేనని ఆదేశించారు. ప్రమాణాల ప్రకారమే వాహనదారులు నంబరు ప్లేట్లు అమర్చుకోవాలని స్పష్టం చేశారు. డిసెంబరు నెలలో క్వాంటం కంప్యూటర్‌ను ల్యాండ్ చేయాల్సి ఉందన్నారు. ఈలోపు క్వాంటం పార్కు సెమీ కండక్టర్ పార్కు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పచ్చదనం, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ, నదీ జలాల కాలుష్యం నుంచి కాపాడటం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉద్యోగులు, అధికారులు 'సాఫ్ట్ స్కిల్స్' నేర్చుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు వినూత్న ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తామని, పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తామని వెల్లడించారు. అర్జీదారుల తరఫున ఆలోచించి, సమస్యల పరిష్కారంపై ఆలోచనలు చేయాలని ఉద్యోలకు సూచించారు. పీజీఆర్ఎస్ సహా ప్రజల నుంచి వచ్చే అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు, అధికారుల వద్దకు వచ్చేవారితో సౌమ్యంగా మాట్లాడాలని సూచించారు. తద్వారా పాలనపై ప్రజల్లో సానుకూలత వస్తుందన్నారు. మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఉద్యోగులు పాలనాపరంగా సామర్థ్యాలను పెంచుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా పని విధానం మార్చుకోవాలని సీఎం సలహా ఇచ్చారు. క్షేత్ర స్థాయి పర్యటనలకు ప్రాధాన్యమివ్వాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే పాలనలో వాస్తవాలేమిటో తెలుస్తాయని అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు విధాన నిర్ణయాలను సరిచేసుకునేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. రాష్ట్రానికి బలమైన మానవ వనరుల వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. పాలనా సంస్కరణలపై ఉద్యోగులు, అధికారులకు శిక్షణ ఇప్పించామని చంద్రబాబు గుర్తు చేశారు.

# "మత్తు వదలండి మైదానాలు చేరండి"

**- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి.-"క్రీడల్లో మహబూబ్‌నగర్‌ను నెంబర్ వన్‌గా నిలబెడతాం"**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**






**మహబూబ్‌నగర్. జూన్22(మీడియా టుడే):-** "మత్తు వదలండి... మైదానాలు చేరండి" అని రాష్ట్ర యువజన, క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి యువతకు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సుమారు ?12.53 కోట్ల( సింథటిక్ ట్రాక్ ?10.70 కోట్లు, నాలుగు ఓపెన్ జిమ్స్ ?1 కోటి , ఇండోర్ జిమ్ ?51 లక్షలు, మహిళల అథ్లెటిక్స్ హాస్టల్ కోసం ?32 లక్షలు) వ్యయంతో పలు ఆధునిక క్రీడా సదుపాయాల నిర్మాణానికి ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్న ఈ ట్రాక్ ద్వారా జిల్లాలోని యువ క్రీడాకారులకు ఉన్నత స్థాయి శిక్షణ అందే అవకాశం కలుగనుంది. అదేవిధంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన ఇండోర్ జిమ్ నిర్మాణంతో పాటు నాలుగు అవుట్‌డోర్ జిమ్‌ల ఏర్పాటుకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సదుపాయాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు సమానంగా ఉపయోగపడేలా రూపొందిస్తున్నారు. ముఖ్యంగా బాలికల క్రీడా ప్రోత్సాహానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకంగా బాలికల క్రీడల వసతి గృహాల సముదాయం నిర్మాణ పనులకు సైతం శంకుస్థాపన చేశారు. ఇది జిల్లాలో మహిళా క్రీడాకారుల అభివృద్ధికి కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, "క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా జీవన శైలిని మార్చే శక్తివంతమైన సాధనం అని ఆయన అన్నారు. ప్రతి యువకుడు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలి" అని అన్నారు. పాలమూరు జిల్లాకు ఇప్పటికే ?70 -80 కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. క్రీడా రంగ అభివృద్ధి కోసం అవసరమైతే వంద కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గారు స్పష్టం చేశారు. యువత టైమ్‌పాస్‌గా కాకుండా క్రీడలను సీరియస్‌గా తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో స్విమ్మింగ్ పూల్ ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు మరింత చురుకుగా పనిచేసి యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని సూచించారు. క్రీడా ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా త్వరితగతిన అనుమతులు ఇచ్చి పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. లక్షలాది యువతకు క్రీడల ద్వారా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు మాట్లాడిన ప్రభుత్వ విప్, మంత్రి వాకిటి శ్రీహరి క్రీడాశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం చేసి మహబూబ్ నగర్ కు మంజూరు చేసిన ప్రాజెక్టుకు ఈరోజు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నాడు అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వాలీబాల్, కబడ్డీ అకాడమీతో పాటు క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాను క్రీడల రంగంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే కాకుండా ఒలింపిక్ క్రీడలలో దేశం తరుపున ప్రాతినిధ్యం వహించి బంగారు పతకం సాధించేలా క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇప్పించే ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. అవసరమైతే భూముల సేకరణ చేపట్టి పీడలకు సంబంధించిన అన్ని రకాల వసతులు కల్పిస్తామని తెలిపారు. యువతకు క్రీడల ద్వారా మరిన్ని అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తును బలోపేతం చేయాలని సంకల్పించామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రాబోయే రోజుల్లో దేశంలోనే క్రీడా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. డిల్లీ లో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షులు టిఓఎ.ఎపి జితేంధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్. ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి జానకి, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, కర్పొరేటర్ ఉమర్ కొత్వాల్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , డివైఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఉత్సాహభరితంగా యోగా దినోత్సవం

**ఆనందంగా పాల్గొన్న గీతం ఉన్నతాధికారులు, సిబ్బంది, విద్యార్థులు**


**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 22 :** ఆరోగ్యం, శ్రేయస్సుకు యోగాను ఒక సంపూర్ణ విధానంగా ప్రోత్సహించేందుకు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని క్రీడా విభాగం సోమవారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహభరితంగా జరుపుకుంది. ప్రాంగణంలోని అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను గాంధీ స్క్వేర్ లో ఒకచోట చేర్చి యోగ సాధన చేయించారు. అన్ని వయస్సుల వారిలో శారీరక శక్తి, మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, ఆరోగ్యకరమైన దీర్ఘాయువును ప్రోత్సహించడంలో యోగా పాత్రను నొక్కి చెప్పే ఈ ఏడాది విశ్వవ్యాప్త ఇతివృత్తం 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా'కు అనుగుణంగా ఈ వేడుకను నిర్వహించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగాభ్యాసాల ప్రాముఖ్యత, వాటి ప్రాధాన్యతపై పరిచయంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. దీని తరువాత, భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచించిన కామన్ యోగా ప్రోటోకాల్ కు అనుగుణంగా యోగాసనాలు, కపాలభాతి, ప్రాణాయామం, ధ్యానంతో కూడిన మార్గదర్శక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యోగ సాధనలో అంతా చురుకుగా పాల్గొని, యోగా యొక్క శాస్త్రీయ ప్రయోజనాలపై విలువైన అవగాహన పొందారు. క్రమం తప్పని యోగా సాధన చురుకైన జీవనశైలికి, ఒత్తిడి నియంత్రణకు, వ్యాధుల నివారణకు, సంపూర్ణ శ్రేయస్సుకు ఎలా దోహదపడుతుందో శిక్షకుడు వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తో పాటు పలువురు విభాగాధిపతులు హాజరయ్యారు. వీరంతా ఆరోగ్యకరమైన, మరింత సమతుల్యమైన జీవనశైలి కోసం ఈ ప్రాచీన క్రమశిక్షణను స్వీకరించడానికి అందరితో కలిసి సాధన చేశారు. ఈ వేడుకలలో భాగంగా, పాల్గొన్న వారందరికీ టీ-షర్టులు పంపిణీ చేశారు. హాజరైన వారందరిలో ఐక్యత, శ్రేయస్సు, సామూహిక స్ఫూర్తిని పెంపొందిస్తూ, సామూహిక ఫోటో సెషన్ తో పాటు, రుచికరమైన అల్పాహారంతో ఈ కార్యక్రమం ముగిసింది.




# అంగడిచిటంపల్లి ఎక్స్ రోడ్‌లో ఘనంగా ప్రారంభమైన "ప్రిన్స్ లేడీస్ కార్నర్"

**మహిళల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన వస్తువులు అందుబాటులోకి తెచ్చిన:- ప్రొప్రైటర్ ఎం.డి. ఖదీర్**

**వికారాబాద్ మీడియా టుడే జూన్ 22:-** వికారాబాద్ జిల్లా అంగడిచిటంపల్లి ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "ప్రిన్స్ లేడీస్ కార్నర్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల ప్రజలు, వ్యాపారవేత్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు అవసరమైన అన్ని రకాల వస్త్రాలు, ఫ్యాన్సీ వస్తువులు, కాస్మెటిక్ ఉత్పత్తులు, చుడీలు, హ్యాండ్ బ్యాగులు, బ్యూటీ ఉత్పత్తులు మరియు ఇతర లేడీస్‌కు సంబంధించిన వస్తువులను ఒకే చోట అందుబాటులో ఉంచినట్లు షాపు ప్రొప్రైటర్ ఎం.డి. ఖదీర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమకు కావాల్సిన నాణ్యమైన ఉత్పత్తులను స్థానికంగానే కొనుగోలు చేసుకునే విధంగా ఈ షాపును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.




వినియోగదారులకు నాణ్యతతో కూడిన వస్తువులను సరసమైన ధరలకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే పండుగలు, శుభకార్యాలు, వివాహ వేడుకలు మరియు ఇతర ప్రత్యేక సందర్భాలకు అవసరమైన లేడీస్ వస్తువులు విస్తృతంగా అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ అంగడిచిటంపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఇలాంటి లేడీస్ షాపు ప్రారంభం కావడం సంతోషకరమని, పరిసర గ్రామాల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. నూతన వ్యాపార సంస్థగా ప్రిన్స్ లేడీస్ కార్నర్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ ప్రొప్రైటర్ ఎం.డి. ఖదీర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, మహిళలు మరియు యువకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-గుండాల ఎస్సై ఎం శోభన బాబు**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 22:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని వెల్మజల గ్రామంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండాల సబ్ ఇన్స్పెక్టర్ ఎం శోభన బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, యువత మరియు గ్రామ ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించివివరించారు. ఈ సందర్భంగా ఎస్సై శోభన బాబు మాట్లాడుతూ,మత్తు పదార్థాల బారిన పడిన వ్యక్తుల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిసైతే భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యం, కుటుంబం,సమాజం తీవ్రంగానష్టపోతాయని పేర్కొన్నారు. డ్రగ్స్ వద్దు-స్పోర్ట్స్ ముద్దు అనే నినాదంతో యువతను క్రీడల వైపు మళ్లించాలని ఆయన సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే మంచి భవిష్యత్తు సాధించవచ్చని చెప్పారు. యువత తమ లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణతో కూడిన జీవనం గడపాలని, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌసుద్దిన్ అధ్యక్షత వహించారు,గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవితా శ్రీనివాస్, మండల విద్యాధికారి అగ్గి రాములు,గ్రామ ఉపసర్పంచ్ మహేందర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి రేణుక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే వార్డు సభ్యులు,హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు సింగారం రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందంపాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పొందారు. సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎస్సై శోభన బాబు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి చైతన్యాన్ని కలిగించింది.

# పరిశ్రమల్లో స్థానికులకి ప్రథమ ప్రాధాన్యత కల్పించండి

**అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వాములు కావాలి..**

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 22 :** అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కులో గల పరిశ్రమలు స్థానికులకు ఉద్యోగాల కల్పనలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశ్రమల యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కు లో గల ఐలా కార్యాలయంలో ఆయా పరిశ్రమల యాజమాన్యాలు, ఐలా అధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. ప్రస్తుతం 120 పరిశ్రమలు ఉత్పత్తులు కొనసాగిస్తున్నాయని అధికారులు తెలిపారు. ప్రతి పరిశ్రమ ఉద్యోగాల కల్పనలో స్థానికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రిక్రూట్మెంట్ సమయంలో వివిధ మాధ్యమాల ద్వారా స్థానికులకు సమాచారం అందించాలని కోరారు. దీంతో పాటు ప్రజోపయోగ కార్యక్రమాలకు సి ఎస్ ఆర్ నిధులు కేటాయించాలన్నారు. జులై మొదటి వారంలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఐలా కమిషనర్ శ్రీనివాస్, డిఈ సురేందర్, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



# తుర్కపల్లి గ్రామంలో మాతృదేవోభవ పితృదేవోభవ 7 వ వార్షికోత్సవం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్22:** మాతృదేవోభవ పితృదేవోభవ 7 వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ కురుమేటి నవీన్ అమ్మ జ్ఞాపకార్థం కురుమేటి నరసమ్మ 17వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రంలోని వివిధ సామాజిక కార్యకర్తలకు బెస్ట్ సర్వీస్ అవార్డు 2026 భువనగిరి యాదాద్రి తుర్కపల్లి గ్రామంలో ఘనంగా ఏర్పాటు చేయడంజరిగింది .మాతృదేవోభవ పితృదేవోభవ స్థాపించి గ్రామంలోని ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేసి,గ్రామంలోని పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు,అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ చేపిస్తూ, పాఠశాల విద్యార్థుల పుస్తకాలు పంపిణీ చేస్తూ,తన ఇంటిని గ్రంథాలయంగా మార్చిన డా కురుమేటి,నవీన్ తనలాంటి యువత ప్రోత్సహిస్తూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల చెందిన యువత,యువకులను గుర్తించి ప్రోత్సహిస్తూ ఉత్తమ బెస్ట్ సర్వీస్ అవార్డు 2026 ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని సాటి మనిషిని సహాయం చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలన్నారు.

# పంట మార్పిడి విధానాన్ని పాటించాలి

**-- గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య భానేష్**



**మంథని జూన్ 22 (మీడియా టుడే):** రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని గుంజపడుగు సర్పంచ్ దండెవేన సంధ్యా బానేష్ అన్నారు. సోమవారం గుంజపడగు గ్రామంలో రైతుల సౌకర్యార్థం భూసార పరీక్ష మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రైతు సంవత్సరానికి ఒక సారి భూసార పరీక్ష చేయించుకోవాలన్నారు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి పద్ధతులను చేపట్టాలని ఒకే భూమిలో ప్రతి ఏడాది ఒకే రకమైన పంటను కాకుండా పంటల మార్పిడి పద్ధతిని పాటించడం అత్యంత ఆవశ్యకమని దీనివల్ల భూమిలో పోషకాలు వృద్ధి చెంది చీడ పీడలు తగ్గి అధిక దిగుబడులను సాధించడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. నేలకు బలం పెంపొందించడానికి ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ రాజశేఖర్, సంతోష్, ప్రశాంత్, మహేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఇన్‌స్పెక్టర్ ధనుంజయకు వెస్లీ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల ఆహ్వానం

**- నాచారం పోలీస్ స్టేషన్‌లో ఆహ్వాన పత్రిక అందజేత**

**- జూలై 2న పాఠశాల ప్రాంగణంలో 50 ఏళ్ల వేడుకలు**

**- పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**




**ఉప్పల్, జూన్ 22 (మీడియా టుడే ప్రతినిధి):** నాచారం వెస్లీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలకు నాచారం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయను పూర్వ విద్యార్థుల బృందం ఆహ్వానించింది. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ స్వర్ణోత్సవ వేడుకలు జూలై 2వ తేదీన ఉదయం 11 గంటలకు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, , కొరపాక అంజి సదానందం తదితరులు పాల్గొన్నారు. పాఠశాల 50 సంవత్సరాల ప్రస్థానాన్ని గుర్తు చేసుకునే ఈ వేడుకలకు పూర్వ విద్యార్థులు, ప్రముఖులు హాజరుకానున్నారు.

# ఎండీర్ ఫౌండేషన్‌కు 23వ జాతీయ అవార్డు.. సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 22 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన "పర్యావరణ మిత్ర నేషనల్ అవార్డ్స్ -- 2026" కార్యక్రమంలో ఎండీర్ ఫౌండేషన్‌కు జాతీయ అవార్డు లభించింది. ఈ అవార్డును హర్యానా మరియు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు , జాతీయ చైర్మన్ డా. యామినేని ఉప్పలరావు, సినీ నటి పూజిత జొన్నలగడ్డ , అంతర్జాతీయ మోడల్ ఆశ్రిత రొయ్యూరు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. పటాన్‌చెరు కేంద్రంగా గత ఎన్నో సంవత్సరాలుగా ఎండీర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అనాథ శవాల అంత్యక్రియలు, పేదలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, వైద్య సహాయం, రేషన్ కిట్ల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎండీర్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ఎండీర్ ఫౌండేషన్‌కు లభించిన 23వ జాతీయ అవార్డును గౌరవంగా స్వీకరిస్తున్నాం. ఇది మా సేవా బాధ్యతను మరింత పెంచింది. ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో ముందుందు కూడా మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు.

# అర్హులైన పౌరులందరినీ సర్ లో భాగస్వామ్యం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 22** జిల్లాలో అర్హులైన పౌరులందరూ ఈ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాశీలో భాగస్వామ్యం చేయాలని, ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల జూన్ 25 నండి జూలై 24 వరకు జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి ఒక బూత్ ప్రతినిధిని నియమించి వివరాలు అందించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (దీూలు) ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ వారికి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు చేర్చడం, తొలగించడం, సవరణలు చేయడం వంటి సేవలను https://voters.eci.gov.in? వెబ్‌సైట్ ద్వారా లేదా ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

**హాస్టల్, విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తంగళ్ళపల్లి లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 22**

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడారు. ఈరోజు ఏ ఏ ఆహార పదార్థాలు వడ్డించారో ఆరా తీశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు వచ్చారో ఆరా తీశారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యాలా చూడాలని సూచించారు. విద్యాలయాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## నాచారం పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన

**విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన**

**చెడు స్నేహాలు, ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచన**

**చదువు, భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని పోలీసుల పిలుపు**




**ఉప్పల్, మే (మీడియా టుడే ప్రతినిధి):**
మల్లాపూర్ సూర్యనగర్‌లోని మోడ్రన్ హైస్కూల్‌లో నాచారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే ప్రభావం, చదువు మరియు భవిష్యత్తుపై కలిగే నష్టాలను వివరించారు. చెడు స్నేహాలు, ఇతరుల ఒత్తిడితో యువత వ్యసనాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి స్నేహాలను ఎంచుకోవాలని, విద్యతో పాటు సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి.. జీవితానికి యస్ చెప్పండి" అనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భట్టికి స్వాగతం పలికిన ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఈ నెల 30వ తేదీన చింతకాని మండలం లో జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ సభా స్థలాన్ని పరిశీలన చేయడానికి హెలికాప్టర్ ద్వారా ఖమ్మం కలెక్టరేట్ కు విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి స్వాగతం పలికిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ టీం మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు.

## ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

**- ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల సమన్వయం కీలకం..కలెక్టర్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 22(మీడియా టుడే):**
ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామూహిక సమస్యలను శ్రద్ధగా విని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిగణించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వెంటనే పరిష్కరించగల అంశాలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి సమస్య వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజా సేవలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణిలో అందిన పలు వినతులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యల నిమిత్తం ఎండార్స్ చేశారు.

**- ప్రజావాణిలో వచ్చిన కొన్ని దరఖాస్తులు..**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన వేపల లక్ష్మి ఇంజినీరింగ్ పూర్తి చేసినప్పటికీ కుటుంబ పరిస్థితుల కారణంగా ఉపాధి అవసరమైందని, అంగన్‌వాడీ టీచర్ పోస్టు కల్పించాలని కోరగా, కలెక్టర్ ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు. షేక్ సఫియా తమ ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని కోరగా, గృహ నిర్మాణ శాఖ పీడీకి ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం మల్లారం మోడల్ కాలనీకి చెందిన మోదంపరుపు సత్యవతి ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని కోరగా, గృహ నిర్మాణ శాఖ పీడీకి పంపించారు. టేకులపల్లి మండలం రామచంద్రునిపేట గ్రామానికి చెందిన గ్రామస్తులు కొత్త గ్రామపంచాయతీ పేరుతో మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరగా, జిల్లా మత్స్యశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో పార్ట్‌టైమ్ తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన విజయనిర్మల తనను విధుల నుంచి తొలగించడంపై న్యాయం చేయాలని కోరగా, తగు విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్‌సీఓకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్

**"నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు**




**వికారాబాద్ మీడియా టుడే జూన్ 22:-** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జూన్ 17 నుండి 26, 2026 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్" కార్యక్రమంలో భాగంగా ఈ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకరమైన సామాజిక సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ వ్యవస్థ, విద్య, ఉపాధి మరియు సమాజంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వ శాఖలతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమాజంలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యవంతమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించవచ్చని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు, సదస్సులు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను సద్వినియోగం చేసుకోవాలి

**సందేహాలుంటే టోల్ ఫ్రీ 9553866388 కాల్ చేయాలి**

**జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మే జిల్లా మీడియా టుడే జూన్ 22**
జిల్లాలోని అర్హులైన పౌరులందరూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ మాట్లాడుతూ.. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని వర్గాలు సహకరించాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుండి జూలై 24 వరకు జరుగుతుందని తెలిపారు. బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి గృహ గణన పత్రాలను అందజేస్తారని చెప్పారు. ఓటర్లు ఆ పత్రాలను పూరించి తిరిగి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటర్లు తమ వివరాలను ఇంటర్నెట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని, ఒకవేళ ఇంట్లో లేని పరిస్థితుల్లో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఇందుకు బూతు స్థాయి అధికారుల వద్ద లభించే దరఖాస్తు పత్రాలను వినియోగించాలని సూచించారు. జూలై 31, 2026న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 1, 2026న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గృహ గణన ప్రక్రియ 84 శాతం పూర్తయిందని తెలిపారు. చిరునామా మార్పులు ఉన్న ఓటర్లు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహ గణన పత్రాలు అందని వారు లేదా బూతు స్థాయి అధికారుల వివరాల కోసం రాష్ట్ర ఎన్నికల అధికారుల అధికారిక వెబ్సైట్లు సందర్శించవచ్చని, లేదా ఉచిత సహాయ సంఖ్య 1950 ను సంప్రదించవచ్చని తెలిపారు. ముఖ్య తేదీలు:- సవరణ కార్యక్రమం: జూన్ 25 నుండి జూలై 24, 2026 వరకు- ముసాయిదా జాబితా విడుదల: జూలై 31, 2026 - అభ్యంతరాల స్వీకరణ: ఆగస్టు 30, 2026 వరకు- తుది జాబితా ప్రకటన: అక్టోబర్ 1, 2026- అర్హత: అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండేవారుఏమైనా సందేహాలుంటే హెల్ప్‌లైన్ 1950 కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు,మీడియా ప్రతినిధులు, ఎలక్షన్ సూపరెండెంట్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

**ఎస్పీ రోహిత్ రాజు - యాంటీ డ్రగ్ అవేర్నెస్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 22(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం "యాంటీ డ్రగ్ అవేర్నెస్" పోస్టర్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు పోస్టర్లు, బ్యానర్లు, యాంటీ డ్రగ్స్ సోల్జర్ సెల్ఫీ పాయింట్లను పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 22 నుంచి 26 వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమాజంలో మార్పు వచ్చినప్పుడే డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించగలమని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని ఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా చేసినా, వినియోగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా నడుస్తున్న ఎస్ఆర్ డీజీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని పాఠశాలను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్**

**విద్యార్థుల భద్రత, ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేసిన నాయకులు**


**విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసి నోటీసులు జారీ**




**ఉప్పల్, జూన్ 22 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం పారిశ్రామిక ప్రాంతంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ డీజీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, వెంటనే సీజ్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నాచారంలోని సదరు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన ప్రాంతంలో పాఠశాల నిర్వహించడం విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రమాదకరమని పేర్కొన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రాంతం పరిశ్రమలు ఉన్న పారిశ్రామిక వాడగా గుర్తించబడిందని, ఇలాంటి ప్రాంతాల్లో గాలి, నీరు, శబ్ద కాలుష్య ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున విద్యాసంస్థల నిర్వహణపై అధికారులు పరిశీలన చేయాలని కోరారు. పాఠశాలల ఏర్పాటుకు విద్యాశాఖ, స్థానిక సంస్థలు, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఎస్ఆర్ డీజీ పాఠశాల అనుమతులు, భవన భద్రత, భూ వినియోగ నిబంధనలు, కాలుష్య పరిస్థితులపై సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు ప్రభుత్వ అనుమతులు కలిగిన పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఏఐవైఎఫ్ సూచించింది. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అలీ, సుధీర్, కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారి రామారావు స్పందించి పాఠశాలను సందర్శించి, ప్రిన్సిపాల్‌కు నోటీసులు అందజేశారు.

## సమయపాలన పాటించాలి.. ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్ వైద్యాధికారులకు హెచ్చరిక.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో ఎ ాసు,జూన్ 22(మీడియా టుడే):**
జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది విధి నిర్వహణ, ప్రధాన కార్యాలయ హాజరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ అంకిత్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది విధిగా ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, విధి సమయాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల చోటుచేసుకున్న మాతృ మరణ ఘటనల నేపథ్యంలో ప్రతి వైద్యాధికారి మరింత బాధ్యతతో వ్యవహరించాలని, గర్భిణీల పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవలు, రిఫరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్‌కు సూచించారు. సమయ పాలన పాటించని వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థల్లో సిబ్బంది హాజరు, సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అందరూ కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఉప్పల్‌లో పలు ప్రాంతాలకు విద్యుత్ నిలిపివేత**

**చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కారణంగా అంతరాయం**

**జూన్ 23న ఉదయం, మధ్యాహ్నం వేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత**

**వినియోగదారులు సహకరించాలని టీజీఎస్‌పీడీసీఎల్ విజ్ఞప్తి**

**ఉప్పల్, జూన్ 22 (మీడియా టుడే ప్రతినిధి):**
చెట్ల కొమ్మల తొలగింపు, వేసవి నిర్వహణ పనుల కారణంగా ఉప్పల్ విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని పలు ప్రాంతాల్లో జూన్ 23న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఉప్పల్ కల్సా ఉపకేంద్రం నుంచి సరఫరా అయ్యే 11 కేవీ వెంకటేశ్వర టెంపుల్ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపివేయనున్నారు. ఈ అంతరాయం పరిధిలో టెంపుల్ లేన్, సెవెన్ హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, పద్మావతి కాలనీ, శ్రీనగర్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. అలాగే ఉప్పల్ 33/11 కేవీ ఉపకేంద్రం నుంచి సరఫరా అయ్యే 11 కేవీ ఆదర్శ్ నగర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ పరిధిలో సాయి రామ్ నగర్, ఆదర్శ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, ఆనంద్ నగర్, మెక్‌డోవెల్ కాలనీ, న్యూ హేమా నగర్, పద్మావతి కాలనీ, వెస్ట్ బాలాజీ హిల్స్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. విద్యుత్ నిర్వహణ పనులకు వినియోగదారులు సహకరించాలని టీజీఎస్‌పీడీసీఎల్ ఉప్పల్ విభాగం అధికారులు కోరారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 22**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నాగవరం శివారులోని కేంద్ర లో విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులను పరిశీలించారు. పాఠశాలలో ఫర్నిచర్, ఇతర అవసరాలపై ప్రిన్సిపాల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అదనపు సౌకర్యాలు లేదా అవసరాలు ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ద్వారా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు

**కేజీబీవీ లో డిజిటల్ తరగతి గది పరిశీలన**

మర్రికుంట లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల (రూ. 9 లక్షల) ద్వారా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని పరిశీలించారు. త్వరలోనే ఈ డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సహకారంతో మొత్తం 16 డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేయడానికి సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను పరిశీలించారు. పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి విద్యార్థికి సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు ఇంటర్మీడియట్ విద్యార్థుల అభ్యాసాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికలను సమర్థవంతంగా వినియోగించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ వనరులను ఉపయోగించడం ద్వారా విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో మెరుగైన అవగాహనతో పాటు మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారుజిల్లాలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు జెడ్పి సీఈవో యాదయ్య, ఎల్ డి ఎం శివకుమార్, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

**మిలీనియం స్కూల్‌లో అక్రమంగా విక్రయిస్తున్న పుస్తకాలు, యూనిఫాంలను సీజ్ చేయించిన పీడీఎస్‌యూ**

**-ప్రభుతం పెట్టిన జి.ఓ లను ఉల్లఘించి మిలీనియం హై స్కూల్స్ గుర్తిపు ని రద్దుచేయాలని.**

**-8 క్లాస్ టు 10 క్లాస్ వర్కు అనుమతి లేకుండా నడుపుతున్న మిలినియం హై స్కూల్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి.**

**-ఖమ్మం జిల్లా లో ఉన్న ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థల్లో జిల్లా అధికారి తనిఖీలు చేపటాలి.**

**-పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రెసిడెన్ టీ.లక్ష్మణ్ డిమాండ్ చేశారు.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

విద్య హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు బలవంతంగా విక్రయించడం దుర్మార్గమైన చర్య అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.ఖమ్మం నగరంలోని మిలీనియం హై స్కూల్ యాజమాన్యం విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట నిరసన ధర్నా నిర్వహించబడింది. విద్యార్థులు, తల్లిదండ్రులపై జరుగుతున్న ఈ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించి పి డి ఎస్ యూ తనిఖీలు నిర్వహించగా ఇ తనిఖీలలో భారీ ఎత్తున పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించి లక్షల రూపాయల విలువైన పుస్తకాలను సీజ్ చేయడం జరిగింది. ఇది విద్యార్థి, తల్లిదండ్రుల హక్కుల కోసం జరిగిన పోరాటానికి లభించిన విజయమని పీడీఎస్‌యూ పేర్కొంది.ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకోవడం తక్షణమే నిలిపివేయాలని, విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.అలాగే జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమంగా పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. విద్యను వ్యాపార వస్తువుగా మార్చే కార్పొరేట్, ప్రైవేట్ విద్యా విధానాలకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది. ఈ కారిక్రమలో జిల్లా నాయకులు సందీప్,హరి, సాధిక్,ప్రవీణ్, గోపి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు...

# గురుకుల పాఠశాల, ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీలు

**- ఆహారం,ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 22(మీడియా టుడే):**

బూర్గంపాడు మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని తెలంగాణ అల్పసంఖ్యాక గురుకుల పాఠశాలతో పాటు మొరంపల్లి బంజర గ్రామంలోని శ్రీ లక్ష్మి గణపతి ఫెర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఆహార నాణ్యత, రైతులకు ఎరువుల లభ్యత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మొదట తెలంగాణ అల్పసంఖ్యాక గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గృహాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంటశాల, భోజనశాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేసి తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి విద్య, వసతి, భోజనం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల చేరికలు, హాజరు శాతం, బోధనా కార్యక్రమాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం మొరంపల్లి బంజర గ్రామంలోని శ్రీ లక్ష్మి గణపతి ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పత్తి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, యూరియా బస్తాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పరిశీలనలో బూర్గంపాడు తహసీల్దార్ కె.ఆర్.కె.వి. ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో జమ్మలరెడ్డి, ప్రిన్సిపాల్ నాగజ్యోతి, వ్యవసాయ శాఖ అధికారి శంకర్, హౌసింగ్ ఏడి, జీపీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు : జిల్లెల చిన్నారెడ్డి**






**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 22**

ప్రతిరోజూ వ్యాయామం చేస్తే శారీరక, మానసిక దృఢత్వం సాధ్యం అదనపు ఎస్పీ: రాజేష్ మీనా, ఐపీఎస్., ఒలింపిక్ విలువలను ప్రజల్లో చాటిచెప్పిన 40వ ఒలింపిక్ డే రన్ యువత క్రీడల్లో రాణించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత అవకాశాలు కల్పిస్తోంది ఫిట్‌నెస్, క్రమశిక్షణ, ఐక్యతకు ప్రతీకగా ఘనంగా నిర్వహించిన ఒలింపిక్ డే వేడుకలు ఒలింపిక్ ఆదర్శాలతో ఆరోగ్యకర భారత నిర్మాణానికి పిలుపుఒలింపిక్ డే రన్ అనేది కేవలం పరుగు కార్యక్రమం కాదు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి, ఐక్యతా భావాన్ని బలోపేతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే మహత్తర ఉద్యమం ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగంగా మార్చుకుని ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు.

**వనపర్తి, జూన్ 22:**

ఆధునిక ఒలింపిక్ క్రీడల ఆవిర్భావాన్ని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఒలింపిక్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 40వ ఒలింపిక్ డే రన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రీడా స్ఫూర్తి, ఐక్యత, గౌరవం, ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రజల్లో పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జిల్లెల చిన్నారెడ్డి , వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ శ్రీ లిరాజేష్ మీనా, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ ఒలంపిక్ డే రన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌక్ మీదుగా రాజీవ్ చౌరస్తా నుండి బస్ డిపో నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు ఉత్సాహంగా సాగిందిఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతగా గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో క్రీడా సంస్కృతి పెంపొందితేనే భవిష్యత్ ఒలింపియన్లు తయారవుతారని అన్నారు. యువత శారీరకంగా దృఢంగా, మానసికంగా స్థిరంగా, సామాజికంగా బాధ్యతాయుతంగా ఎదగాలంటే క్రీడలే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ఒలింపిక్ డే రన్ ద్వారా ప్రజలందరిలో ఆరోగ్యంపై అవగాహన పెరిగి, ఫిట్ ఇండియా -- హెల్తీ ఇండియా లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యకరమైన జీవన విధానానికి, క్రమశిక్షణకు మరియు దేశభక్తి భావన పెంపొందించడానికి అత్యంత ప్రభావవంతమైన సాధనమన్నారు. యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలను జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిళ్లు, ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామాన్ని తమ దినచర్యలో తప్పనిసరిగా భాగం చేసుకోవాలని రోజుకు కనీసం ఒక గంట పాటు నడక, పరుగు, యోగా లేదా ఏదైనా క్రీడలో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన మరియు జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలపై ఎక్కువ సమయం గడపకుండా క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు యువతను మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలు మరియు నేరప్రవృత్తులకు దూరంగా ఉంచి సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు.ఆరోగ్యవంతమైన యువతే దేశానికి నిజమైన సంపద అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఒలింపిక్ డే రన్ సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లి “ఫిట్‌నెస్ -- క్రమశిక్షణ -- ఆరోగ్యం” అనే మూడు విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, శ్రీమతి ఎస్.ఎల్.ఎన్. మాధవి రమేష్, ఒలింపిక్ డే కన్వీనర్లు, జిల్లెల సురేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి బొలమోని కుమార్, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి, జిల్లా యువజన క్రీడల అధికారి, సుధీర్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ, పీడీలు మన్యం యాదవ్, శ్రీనివాసులు, నిరంజన్ గౌడ్, మధు, శ్రీదేవి, ఈశ్వరమ్మ, వివిధ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థులు చెడు వ్యసనాలకు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## ఎస్ఐ సిరిసిల్ల అశోక్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 22**

విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు.ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట్ గ్రామంలో ఆదర్శ పాఠశాలలో నా కోటింగ్ డ్రగ్స్ నివారణ కార్యక్రమాన్ని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు తెలియజేశారు. ఎక్కువగా 16 సంవత్సరాలు పైబడిన విద్యార్థులు యువత ఈ డ్రగ్స్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు విద్యార్థులను డ్రగ్స్ కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా చుట్టుపక్కల డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం వస్తే 1908కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మెయిల్ ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని, అలా ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అయన తెలియజేశారు. డ్రగ్స్ నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో రహీంఖాన్ పేట్ గ్రామ సర్పంచ్ కముటం లావణ్య రాములు, ప్రిన్సిపల్ గంగాధర్ ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డిడిఆర్ఎఫ్ శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి

**- ప్రజలకు సత్వర సహాయమే లక్ష్యం: డీఎస్పీ.**

**మణుగూరు,జూన్ 22( మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం తుమ్మలచెరువు వద్ద నిర్వహిస్తున్న జిల్లా విపత్తు స్పందన దళం (డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ - డిడిఆర్ఎఫ్) శిక్షణ కార్యక్రమాన్ని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా శిక్షణా శిబిరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీఎస్పీ, సిబ్బందికి అందిస్తున్న శిక్షణ తీరును పర్యవేక్షించారు. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, ఇతర అత్యవసర పరిస్థితుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించడంలో డిడిఆర్ఎఫ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.విపత్తు సమయంలో వేగంగా స్పందించేలా సిబ్బంది తమ నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. శిక్షణను సమర్థవంతంగా నిర్వహించి, ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి ఎంతో అవసరమని పేర్కొంటూ, సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని డీఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం సీఐ ఎల్లయ్య, ఇతర పోలీసు అధికారులు, డిడిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 25 న డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు జన్మదిన వేడుక

**-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుక**

**-డాక్టర్ పిట్టల 74వ జన్మదినం జరుపుకునేందుకు ఆహ్వానం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల అధ్యక్షులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు 74వ జన్మదినం సందర్భంగా ఈనెల 25 న ఖమ్మం పట్టణంలోని నూతన జిల్లా కార్యాలయంలో( ఓల్డ్ భద్రాద్రి బ్యాంక్ భవనంలో బాలాజీ నగర్)పాత ఎల్ఐసి కార్యాలయం ఎదురు రోడ్డు( అభిరుచి మెస్ ఎదురుగా) ఉదయం11 గంటలకు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపేందుకు ఏర్పాటు చేయనైనది. డాక్టర్ పిట్టల 74వ జన్మదిన వేడుకలలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు,ముఖ్య నాయకులు, మహిళా సోదరీమణులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి, అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్,నెమలికొండ మణికుమార్, నాగరాజు,గరిడేపల్లి వెంకటరామయ్య, దాసరి శ్రీనివాసరావు,సాగర్, పెద్ద భాస్కర్, నరసింహారావు, రాయల శ్రీనివాసరావు, సాలయ్య, బి వెంకటేశ్వర్లు, టి రాము, రాములు, మహమూద్,సత్యం,వీరన్న, నాగేశ్వరరావు,కృష్ణమూర్తి, చంద్రారెడ్డి, కొండలరావు,మధుప్రియ, శ్రీదేవి,బాలాకుమారి, జయమ్మ,కోరారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**159 అర్జీలు స్వీకరించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్: మీడియా టుడే , జూన్ 22 :

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 159 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి

మిర్యాలగూడ, జూన్ 22 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యా దోపిడీకి పాల్పడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ కి విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్రావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో వారి ఇష్టానుసారంగా ఫీజులు నిర్వహించుకుని పేద విద్యార్థులే లక్ష్యంగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు అత్యధిక డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక శోభకు గురి చేస్తా ఉన్నారు. అంతేకాక ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల పేరుట, యూనిఫామ్ పేరిట, టై, బెల్ట్ పేరిట అత్యధిక డబ్బులు వసూళ్లు చేస్తూ వ్యాపార సామ్రాజ్యాన్ని కొనసాగిస్తా ఉన్నారు. అలాంటి విద్యా సంస్థలు యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని విద్యార్థులు తల్లిదండ్రులకు న్యాయం చేసి ప్రభుత్వ నిబంధనలను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, బీసీ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ సిద్ధం రాజు, ఎల్ హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు సైదా నాయక్, బీసీ యువజన సంఘం నియోజకవర్గ నాయకులు మునగాల శైలేందర్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు పట్టేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లసమస్యలుపరిష్కరించండి

**-హెల్త్ కార్డులు సత్వరమే ఇవ్వాలి - ఐదు విడతల డిఏ మంజూరు చేయాలి**

**-పిఆర్సి సత్వరం ప్రకటించాలి - ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలి.**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరుతున్నామని ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పలుసమస్యలుఎదుర్కొంటున్నారని, వాటిని సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో హాజరైన పెన్షనర్ల సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి పేరున చేసిన మెమొరాండం ప్రతిని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కారుమంచి శ్రీనివాసరావు కు అందజేశారు.పెన్షనర్లకు తక్షణమే నగదురహిత వైద్యం అమలయ్యేలా హెల్త్ కార్డులు అందించాలని, పెండింగ్ లో వున్న ఐదువిడతల డిఏమంజూరు చేయాలని, పిఆర్సిని సత్వరం ప్రకటించి అమలు చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని తమ సంఘం కోరుతున్నదని, ఆమేరకు రాష్ట్ర వ్యాపితంగా నేడు ఆయా జిల్లా కేంద్రాలలో జిల్లాకలెక్టర్ లకు మెమొరాండం అందజేసినట్లు ఎస్జిపిఏటి నాయకులు విమేరిఏసుపాదం, పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, కొలికొండశరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, జిల్లావెంకటేశ్వర్లు,మహిళా కార్యదర్శి తాడిఅంజలి, టిపిటిఎఫ్ పూర్వప్రధానకార్యదర్శి మనోహరరాజు, విశ్రాంత మండలవిద్యాధికారి పాకనాటి నాగిరెడ్డి, జిల్లా నాయకులు బెల్లం రాధాకృష్ణ మూర్తి,జి మధుకరరెడ్డి,ఊడుగు సుధాకర్ ,చాపలమడుగు సుధాకర్, యండిహుస్సేన్, గండ్లూరికృష్ణారావు,ప్రసాదరావు, ఖమ్మం నగర శాఖ ముఖ్యకార్యకర్తలు యంరామారావు, చీదిరాల వెంకటేశ్వరరావు, ఏసాగర్, వెచ్చారామకృష్ణ,పివీరభద్రరావు, ుధుసూధనరెడ్డి,పినాగేశ్వరరావు,ఆదినారాయణ, వైనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ ఆదివాసీ వికాస పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశం

**- ఆదివాసీల సమస్యలు, హక్కుల పరిరక్షణపై విస్తృత చర్చ**

మణుగూరు,జూన్ 22( మీడియా టుడే): గుజరాత్ రాష్ట్రంలోని జట్లాపూర్‌లో అఖిల భారతీయ ఆదివాసీ వికాస పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జాతీయ కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశానికి జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొమరం లక్ష్మణరావు, ముక్తి భాస్కరరావు హాజరయ్యారు. సమావేశంలో ఆదివాసీల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, విద్య, ఉపాధి, సామాజిక సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ ఆదివాసీ వికాస పరిషత్ జాతీయ అధ్యక్షుడు సోమజీ భాయ్ దమోర్, పార్లమెంట్ సభ్యుడు, మాజీ మంత్రి, ఎస్సీ-ఎస్టీ కమిటీ చైర్మన్ పగ్గాన్ సింగ్ కులస్తే, జాతీయ మహిళా అధ్యక్షురాలు, మాజీ మంత్రి గీతా శ్రీ ఓరన్, జాతీయ ప్రధాన కార్యదర్శి శంకరలాల్ బోధత్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.వివిధ రాష్ట్రాల అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సంక్షేమ పథకాల అమలు, హక్కుల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆదివాసీల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ కోసం అఖిల భారతీయ ఆదివాసీ వికాస పరిషత్ నిరంతరం కృషి చేస్తూ, సంఘటితంగా పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.




## సేవ్ మణుగూరు పోరాటాన్ని విజయవంతం చేయండి

**- పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలి: కూనంనేని సాంబశివరావు.**

**- ఏఐటియుసి ఆధ్వర్యంలో రెండు రోజుల నిరాహార దీక్షలు ప్రారంభం.**



మణుగూరు,జూన్ 22( మీడియా టుడే): పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, మణుగూరు ఓసీపీ మూసివేయకముందే ఎక్స్‌టెన్షన్ అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (AITUC) ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షలు శనివారం మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో ప్రారంభమయ్యాయి. దీక్షా శిబిరాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఎండీఆర్ చట్టం ద్వారా దేశంలోని బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ చట్టానికి మద్దతు తెలపడం వల్లే తెలంగాణలోని బొగ్గు బ్లాకులు వేలానికి వచ్చాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.మణుగూరు భవిష్యత్తు కోసం పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే అప్పగించడంతో పాటు, ప్రస్తుతం కొనసాగుతున్న మణుగూరు ఓసీపీకి ఎక్స్‌టెన్షన్ అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో వేలాది మంది సింగరేణి, కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. సింగరేణి బొగ్గు ఆధారంగానే హెవీ వాటర్ ప్లాంట్, భద్రాచలం పేపర్ బోర్డు, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వంటి పరిశ్రమలు ఏర్పడి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు. సింగరేణి భవిష్యత్తుతో పాటు మణుగూరు మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని పేర్కొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడం వల్ల సంస్థ ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. సింగరేణి అభివృద్ధి, సేవ్ మణుగూరు ఉద్యమానికి సీపీఐ, ఏఐటీయూసీ కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు.పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించడంతో పాటు మణుగూరు ఓసీపీకి ఎక్స్‌టెన్షన్ అనుమతులు మంజూరు చేయకపోతే అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ దీక్షా శిబిరానికి మణుగూరు మెడికల్ షాప్ అసోసియేషన్, తెలుగుదేశం పార్టీ, టీయూసీఐ నాయకులు సంఘీభావం ప్రకటించారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, సీపీఐ పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి సరేడ్డి పుల్లారెడ్డి, మహిళా రాష్ట్ర నాయకురాలు మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ టౌన్ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామనరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జి. పుల్లారావు, ఆఫీస్ బేరర్లు, పిట్ సెక్రటరీలు, కౌన్సిల్ సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించకూడదు**

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.**



ములుగు కలెక్టరేట్ జూన్ 22( మీడియా టుడే) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, జాప్యానికి తావు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 78 దరఖాస్తులు రాగా,వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 35, పెన్షన్లకు 18, ఇతర శాఖలకు సంబంధించినవి 25 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీ హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ డి ఓ కృష్ణవేణి, డి ఆర్ ఓ రవికుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణాశాఖ అధికారి వెంకన్న మరణం పట్ల

## రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 22: సోమవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ గణపురం మండలం చెల్పూర్ శివారులోని ఆర్టీఓ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మరణించడం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై మంత్రి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫోన్ చేసి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటన ఎంతో విషాదకరమని పేర్కొంటూ, మరణించిన అధికారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రహదారి భద్రతపై నెల రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలలో వెంకన్న చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు.ఈ ఘటనపై తగిన విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరణించిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న లారీ ప్రమాదంలో మరణించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ సంతాపం తెలిపారు.సోమవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రవాణాశాఖ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మరణించటం చాలా బాధాకరమని అన్నారు. ప్రధాన ఆసుపత్రిలో ఉంచిన వెంకన్న పార్థివ దేహాన్ని దర్శించిన కలెక్టర్ భావోద్వేగానికి గురయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా జగిత్యాల జిల్లా నుండి ఇటీవల మన జిల్లాకు బదిలీపై వచ్చిన వెంకన్న విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారని తెలిపారు.అలాంటి నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు.వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.వెంకన్న. మహబూబాబాద్ జిల్లా మరిపెడా బంగ్లాకు చెందిన వ్యక్తి అని,2012లో రవాణా శాఖలో ఏఎంవిఐగా ఉద్యోగం సాధించారని తెలిపారు.ప్రమాదంలో మరణించిన వెంకన్నకు భార్య, ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు.ప్రభుత్వం తరపున కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ విషాదసమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వెంకన్న సంతాప సభ నిర్వహించి వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి

**-ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయం ఖమ్మం**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపి రమణమూర్తి అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నగరంలోని స్టెమ్ పార్క్ జూనియర్ కళాశాల జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు.చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే సందర్భంగా చిన్నారులకు బట్టలు పండ్లు పంపిణీ చేసిన హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ వ్యాసభట్టు శ్రీవాణి



హైదరాబాద్ జూన్ 22( మీడియా టుడే): ఫాదర్స్ డే సందర్భంగా హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ వ్యాసభట్టు శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో చిన్నారులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండ్రి కుటుంబానికి వెన్నుముక లాంటి వారని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజంలోని నిరుపేద చిన్నారులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొని చిన్నారులతో ఆప్యాయంగా గడిపారు. పిల్లలకు నూతన వస్త్రాలు పండ్లు అందజేసి వారి ముఖంలో చిరునవ్వులు నింపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, అవసరమైన వారికి చేయూతను అందించాలని ఈ సందర్భంగా శ్రీవాణి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ అధికారులు అని దుకాణాలు రెస్టారెంట్లు హోటల్ యజమానులకు ఫోన్ కాల్స్ చేస్తున్న మోసపూరిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 22 జిల్లాలో ఇటీవల కొంతమంది మోసగాళ్లు తమను తాము ఫుడ్ సేఫ్టీ అధికారులుగా పరిచయం చేసుకొని దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్ల యజమానులకు ఫోన్ కాల్స్ చేస్తున్నారని అలాంటి మోసపూరిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆహార తనిఖి అధికారి వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారి కానీ, వారి సిబ్బంది కానీ ఎవరికి ఫోన్ కాల్స్ చేయరని, కాబట్టి ఇలాంటి కాల్స్ వస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. ఎవరైనా తమను ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులమని చెప్పి ఫోన్ ద్వారా సంప్రదిస్తే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసపూరిత చర్యలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీలో అవగాహన సదస్సు




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 22 : ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజ్ లో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల కార్యక్రమాలపై సి సి కెమెరాల అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కాలేజ్, షాపింగ్, బస్టాండ్, ఇతర వస్తువుల కొనుగోలుకై బయటికి వెళ్ళినప్పుడు మీరు ఉన్నచోట చుట్టుప్రక్కల ఎవరైనా అనుమానస్పదంగా అనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది షీ టీం విగ్నేష్ పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యల పరిష్కారానికి తక్షణ స్పందన

**- దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపిన ఐటిడిఏ పీఓ రాహుల్**



భద్రాచలం ,జూన్ 22( మీడియా టుడే): ఐటీడీఏ గిరిజన దర్బార్‌కు తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన వికలాంగులు తన ఛాంబర్ నుంచి గిరిజన దర్బార్‌కు వెళ్తున్న సమయంలో ఎదురుపడడంతో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వెంటనే స్పందించారు.వారి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని, వారు సమర్పించిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపిస్తూ, వికలాంగుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆయన సూచించారు.

## పసుపు పరిశ్రమను సందర్శించిన బ్యాంక్ మేనేజర్



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 22 : జె.ఎం.కె.పి.ఎం పసుపు రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని నూతనంగా పదోన్నతిపై జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు కు వచ్చిన మేనేజర్ కేదార్ పరీక్ సోమవారం పరిశ్రమను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మారుమూల గ్రామీణ ప్రాంతంలో యూనియన్ బ్యాంకు సర్వీస్ పరిధిలో ఇట్లాంటి పరిశ్రమ ఉండడం చాలా సంతోషకరమైన విషయం ముఖ్యంగా పసుపు రైతుల విలువ ఆధారిత వస్తువులను తయారు చేసి ఉత్పత్తులను ఎక్కువ ఆర్గానిక్ పద్ధతిలో ఉత్పత్తి చేసి మంచి కార్పొరేట్ సంస్థలకు అందించే విధంగా కృషి చేసుకున్నట్లయితే దాని ద్వారా ఎన్నో రకాలుగా రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని తెలియపరుస్తూ యూనియన్ బ్యాంక్ ద్వారా ఈ యొక్క పరిశ్రమకు వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని రైతులు ఈ యొక్క రైతు ఉత్పత్తిదారుల సంఘం వినియోగించుకోవాలని పసుపును కొనడం అమ్మడం పసుపు పౌడర్ తయారు చేయడం ఎగుమతి దిగుమతుల కొరకైన మేము ఆర్థికంగా సహకరిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది .ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు పాటుకూరి తిరుపతి రెడ్డి, పరిశ్రమ యొక్క వివరాలు మేనేజర్ కు తెలియపరచడం జరిగింది.

## గోపాల్ పేట మండలం- వ్యవసాయ శాఖ

## “చాకల్పల్లి గ్రామంలో క్షేత్ర బచావో(పొలం సంరక్షణ)కార్యక్రమం “

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 22



గోపాలపేట మండలం లోని చాకల్పల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో “క్షేత్ర బచావో” (పొలం సంరక్షణ)కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం డా. జి. భావని, ఆర్. అనిత, వ్యవసాయ అధికారి ఏవో కరుణశ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారినాగరాజు, గ్రామ సర్పంచ్ శేషి రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. భావని మాట్లాడుతూ రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలని రైతులకు సూచించారు. అలాగే నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సేంద్రీయ ఎరువులు, జీవ ఎరువుల వినియోగం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక మరియు సాగు ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. ఆర్. అనిత సమీకృత వ్యవసాయ విధానం ద్వారా వ్యవసాయ ఆదాయం పెంపు, వనరుల సమర్థ వినియోగం మరియు రైతు కుటుంబాల స్థిరమైన జీవనోపాధి సాధ్యమవుతుందని వివరించారు.వ్యవసాయ అధికారి కరుణశ్రీ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులు మరియు పప్పుధాన్యాల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీల గురించి వివరించి రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు ప్రస్తుత సీజన్‌కు అనువైన వరి వంగడాల ఎంపికపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.గ్రామ సర్పంచ్ శేషి రెడ్డి రైతులకు రసాయన రహిత, పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆరోగ్యకరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల రైతులు మరియు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని స్థిరమైన వ్యవసాయం, పంటల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

జూన్ 22, 2026-నిర్మల్ మీడియా టుడే



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, “ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక” కార్యక్రమానికి సంబంధించి జిల్లా ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశానికి సిద్ధంగా ఉండాలన్నారు. శాఖలవారిగా చేపట్టిన కార్యక్రమాలు, సక్సెస్ స్టోరీలు, నివేదికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించి “నషా ముక్త్ భారత్ అభియాన్” గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిశోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూముల సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

జూన్ 22, 2026-నిర్మల్ మీడియా టుడే



భూముల రీ సర్వే, సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ లక్ష్మణచందా మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న భూముల రీ సర్వే, సర్వే తీరును పరిశీలించారు. ముందుగా ముని పెల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన రీ సర్వే తీరును కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలకు రెవెన్యూ మ్యాపులు లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, రీ సర్వే ద్వారా గ్రామాల రెవెన్యూ మ్యాపులు సిద్ధం చేయాలన్నారు. అధునాతన కొలతల యంత్రాల సామాగ్రిని ఉపయోగించి సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సర్వే చేయడం వల్ల రైతులకు సంబంధించిన భూముల సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సర్వే వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. అనంతరం చామన్ పల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సర్వే ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, తహసిల్దార్ సరిత, డిప్యూటీ ఇన్స్ పెక్టర్ విటల్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలి

**బి.ఎల్.ఒ లకు ఓటరు నమోదు ప్రక్రియలో అణువంత అనుమానం**

**ఉన్నా నివృత్తి చేసుకోవాలి - ఆర్డీఓ సుబ్రమణ్యం**

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 22



ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో బూత్ లెవల్ అధికారులదే కీలక బాధ్యత ఉంటుందని, ఇంటింటికి వెళ్లి సర్వే చేసేటప్పుడు వచ్చే అనుమానాలను శిక్షణ తరగతిలోనే నివృత్తి చేసుకోవాలని ఆర్డీఓ సుబ్రమణ్యం స్పష్టం చేశారు. జూన్ 15 నుండి నిర్వహిస్తున్న బి.ఎల్. ఒ లు, బూత్ లెవల్ ఏజెంట్ లకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆర్డీఓ సమావేశ మందిరములో పెద్దమందడి మండల బి.ఎల్. ఒ లు, బి.ఎల్. ఎ లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ వివరిస్తూ ఎస్. ఐ. ఆర్ మీద ఇప్పటికే ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు చాలా అనుమానాలు ఉన్నాయని, వాటన్నింటిని నివృత్తి చేస్తూ ఎలాంటి తప్పులకు తావు లేకుండా సజావుగా ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతం చేయడానికి బి.ఎల్. ఒ లదే కీలక బాధ్యత ఉంటుందన్నారు. తప్పులు చేస్తే చాలా సమస్యలు వస్తాయి కాబట్టి అర్హత ఉన్న ప్రతి ఓటరుకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేయడం, ఒకటికి రెండు సార్లు రాకుండా చూసుకోవడం, చనిపోయిన ఓటర్లను తొలగించడం వంటివి జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంటుందన్నారు. అందువల్ల ఏ అనుమానం ఉన్నా ఒకటికి రెండుసార్లు అడిగి అనుమానాలు లేకుండా వెళ్లాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు అన్ని తెలియజేయడంతో పాటు నమూనా ఫారాలు ఇచ్చి పూరించే విధంగా శిక్షణ ఇచ్చారు. బూత్ లెవల్ ఆఫీసర్లు, ఏజెంట్లు శిక్షణలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ జామ్‌తో నీట్ పరీక్ష కోల్పోయిన విద్యార్థినికి న్యాయం చేయాలి

**- ఇసుక లారీల రద్దీపై చర్యలు తీసుకోవాలి- రేణుక అక్షర మహిళా మండలి**



మణుగూరు,జూన్ 22( మీడియా టుడే): మణుగూరు నుంచి కొత్తగూడెంకు నీట్ పరీక్ష రాయడానికి వెళ్తున్న ఓ విద్యార్థిని మార్గమధ్యంలో ఏర్పడిన భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా చేరుకోవడంతో పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోవడం బాధాకరమని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరం మొత్తం కష్టపడి చదివిన విద్యార్థిని భవిష్యత్తు ట్రాఫిక్ సమస్యల కారణంగా దెబ్బతినడం విచారకరమన్నారు. ఇసుక ర్యాంపుల నుంచి భారీగా లారీలు, టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.విద్యార్థులు, పాఠశాల బస్సులు, సాధారణ ప్రజలు ప్రయాణించే రహదారులపై భారీ వాహనాల రద్దీని నియంత్రించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. వాహనాల పర్మిట్లు, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఇసుక ర్యాంపుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరింది.ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు ఎండి షబానా, బొడ్డు సౌజన్య, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం శైలజ, బాడిష పార్వతి, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్‌పై జిల్లా వ్యాప్తంగా పోలీసుల చైతన్య యాత్ర SP పరితోష్ పంకజ్

**మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసుల విస్తృత ప్రచారం**

**జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వారం రోజుల అవగాహన కార్యక్రమాలు**

**పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,జూన్ 22.

యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., పిలుపునిచ్చారు. జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మాదకద్రవ్యాల మత్తులో పడితే కుటుంబాలతో పాటు సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేర ప్రవర్తన, కుటుంబ కలహాలు వంటి అనేక దుష్పరిణామాలు ఏర్పడతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, అవగాహన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై వివరిం చనున్నట్లు చెప్పారు. యువతలో చైతన్యం తీసుకురావడం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.సమాజంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుం టున్నారని, అక్రమంగా మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారం ఉంటేనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో యాంటీ డ్రగ్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ, “డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ నరేందర్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఎస్సై కావేరి, ఎస్-ఎన్‌వైఏబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ సర్కార్

**కొడంగల్ లోను గులాబీ జెండా ఎగరేస్తాం.**

**టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు.**




మీడియా టుడే అచ్చంపేట (జూన్ 22):

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులు పండించిన ప్రతి గింజ కొంటానని మోసపూరిత మాటలు చెప్పి రైతులను మోసగించారని చివరకు కేంద్రం పై నెట్టి చేతులెత్తేశారని రైతులకు రైతు బీమా, రైతు బంధు, మత్స్యకారులను, గీత కార్మికులను, గొల్ల కురుమలను విస్మరించారని, ఎస్సీ ఎస్టీలకు బడ్జెట్లో నిధులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటూ నేటికీ కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి వారికి ఇవ్వలేదని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.సోమవారం అచ్చంపేట పట్టణంలోని బికె ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దగా మోసపు పాలన కొనసాగిస్తున్నారని తెలంగాణకు త్వరలోనే విముక్తి లభిస్తుందని వారు పేర్కొన్నారు. రానున్న 2028 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయభేరి మోహిస్తుందని ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 సీట్లకు 14 గెలుస్తామని అన్నారు, సీఎం సొంత నియోజకవర్గం తమ పార్టీ గెలుపు ఖాయమని జోష్యం చెప్పారు. కార్యకర్తలు ఎవరు వద్దని కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందని, ఎలాంటి ఇబ్బంది వచ్చిన తాము చూసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త మరియు జనార్దన్ రెడ్డి స్థానిక సీనియర్ నాయకుడు పోకల మనోహర్ మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్యమే సేవల సామర్థ్యానికి పునాది

**ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు**

**200 మంది అధికారులు, ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**




ములుగు జిల్లా జూన్22(మీడియా టుడే)

ఉద్యోగుల ఆరోగ్యమే సేవల సామర్థ్యానికి పునాదిగా ఉంటుందని,ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని,ఉద్యోగుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశాల మేరకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ములుగు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హెల్త్ క్యాంపును పరిశీలించి వైద్య సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు.స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఉద్యోగులు కూడా తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచిస్తూ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులు విధి నిర్వహణలో ఎల్లప్పుడూ ఒత్తిడితో పనిచేయాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా ఉద్యోగులు మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలరని తెలిపారు. ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఉద్యోగుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందిం చేందుకు ఎంతో ఉపయోగపడతాయని న్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ఉద్యోగులను ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు ప్రోత్సహిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టారు.ములుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైద్య బృందం ఆరోగ్య శిబిరంలో దాదాపు 200 మంది అధికారులు, ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జీ, సంఘ నాయకులు పోలురాజు, కందుల జీవన్ కుమార్, మేడి చైతన్య, ఎం. ప్రకాష్ రెడ్డి, కొమురయ్య, రాజు, బి. యశ్వంత్, శిరీష, రఫీక్, శైలజ, ఎం. రాజు, జి. కృష్ణ ప్రసాద్, మహేష్, ఏవో రాజ్ కుమార్, బి. బాలయ్య, టి. సారంగపాణి, రహీం, సందీప్, తేజ, వరుణ్, సరిత, జైస్మిత, సాయి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులుఎప్పుడైనాసంభవించే అవకాశమున్నందున యంత్రాంగం అన్నివేలల్లో అప్రమత్తంగా ఉండాలి.

**రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 22:

విపత్తులు ఎప్పుడైనా సంభవించే అవకాశమున్నందున యంత్రాంగం అన్ని వేళల్లో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యుత్, వ్యవసాయ, ఇరిగేషన్,ఆర్ అండ్ బి,పశు సంవర్ధక, అగ్నిమాపక, సక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి శాఖల వారిగా చేపెట్టాల్సిన విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యత అని అన్నారు.పరిస్థితులు ఎప్పుడు ఎలా మారుతాయో ముందుగా అంచనా వేయడం కష్టమని, అందువల్ల అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రత్యేకంగా వరదలు, భారీ వర్షాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా యంత్రాంగం అసాంతం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అలాగే ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ సమయంలో త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పనిచేసి, విపత్తుల ప్రభావాన్ని తగ్గించే దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ముందస్తుగా పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు లోతట్టు ప్రాంతాలలో ప్రజలు రోడ్లపై నీళ్లు చేరిన సమయంలో ప్రయాణాలు చేయకుండా నిలుపుదల చేసేందుకు బార్కేటింగ్ ఏర్పాటు చేయాలన్నారు ప్రస్తుతానికి సమీపులు ఉన్న గర్భిణీ మహిళలను గుర్తించి సమీపారుక కేంద్రాలకు తరలించాలన్నారు అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను కూడా సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని అన్నారు గ్రామపంచాయతీ మున్సిపల్ అధికారులు సీజనల్ వ్యాధులు నియంత్రణకు దోమల వ్యాప్తి నిరోధానికి చర్యలు చేపట్టాలని సూచించారు.వర్షాలు వరదల సమయంలో పశువులను మేతకు వదలకుండా ఇంటి పట్టిన జాగ్రత్త చేయాలని ప్రదేశాలలో గడ్డివేయాలని సూచించారు వర్షాలు వరదలు పొంగుతున్న సమ్మెలో రైతులు పొలాలకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థ అదనపుకలెక్టర్ విజయలక్ష్మి డిఆర్ఓ వసంతకుమారి, కాటారం ఆర్డీవో రవీందర్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



నిర్మల్ జిల్లా సోఫీనగర్ : గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల ఆదనవు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లుజిల్లా స్థానిక సంస్థల ఆదనవు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సోమవారం ఉదయం సోఫి నగర్ లో గల ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వసతి గృహంలో కల్పిస్తున్న వసతుల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. వారితో ముచ్చటిస్తూ వారి విద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతిరోజు వారికి మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారో లేదో అని కూడా అడిగారు. ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ కలెక్టరేట్: జూన్ 22, 2026 మీడియా టుడే**

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెల్లో నివసించే అర్హులైన పేదలందరికీ రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని తెలిపారు. రెండో దశలో మంజూరైన ఇండ్లు, దరఖాస్తుల పరిశీలన, అనుమతించిన ఇండ్లు, ఎంపీడీవో లాగిన్ ల నుండి కలెక్టర్ లాగిన్లకు పంపిన ఇండ్లు, తదితర వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజు వారీగా సంబంధిత రిపోర్టులన్నీ తమకు అందజేస్తూ ఉండాలని వివరించారు. ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో 23 ఫిర్యాదుల స్వీకరించిన అదనపు ఎస్పీ చంద్రయ్య



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 22**

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులను అదనపు ఎస్పీ చంద్రయ్య స్వీకరించారు. ఈ సందర్భం గా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ బాధితుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అదనపు ఎస్పీ తెలిపారు

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకం

### -ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




**కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 22 :**

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్లో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఎల్ఓ,సూపర్ వైజర్లకు నిర్వహించి అవగాహన శిబిరానికి ఆయన ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటర్ల జాబితా ఎంతో అవసరమని అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు చేసుకోవడం ఎంత ముఖ్యమో, జాబితాలోని అర్హులైన వారి పేర్లు తొలగింపునకు గురి కాకుండా చూసుకోవడం అంతే ముఖ్యమన్నారు. కేంద్ర చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఓటర్ల పేర్లు జాబితా నుంచి అక్రమంగా తొలగింపునకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం, తప్పులు ఉండటం లేదా చిరునామా మార్పులు వంటి పొరపాట్లను వెంటనే సవరించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడూతూ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవడం, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. సర్ విధులు నిర్వహించే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ శిబిరంలో తహాసీల్దార్లు కర్ర శ్రీనివాస్ రెడ్డి(తిమ్మాపూర్), ఇప్ప నరేందర్ (గన్నేరువరం), సురేష్ (ఇల్లంతకుంట), శ్రీకాంత్ (బెజ్జంకి), విజయ్ కుమార్ (మానకొండూర్), కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణితోపాటు పలువురు ఆర్ఐలు పాల్గొన్నారు.

# వంతెన కట్టాం రోడ్డు ఎక్కడ?

### కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి ప్రజలే బలవుతున్నారా?

### -బిఆర్ఎస్ పార్టీ కొడకండ్ల మండల కో-ఆర్డినేటర్ దేశ గాని సతీష్ గౌడ్




**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్22:** కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం, ఏడునూతుల, రంగాపురం, గట్లకుట్ల, కాన్మాయగూడెం, ముత్తారం, వల్మిడి, సిరిసన్నగూడెం, పాలకుర్తి, పోచంపల్లి, కోరిపెల్లి గ్రామాల ప్రజల చిరకాల కల అయిన వంతెన నిర్మాణాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, మాజీ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో మంజూరు చేసి పూర్తి చేసింది.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, వంతెనకు అనుసంధానంగా వేయాల్సిన బిటి రహదారి పనులను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైంది.వంతెన నిర్మాణం పూర్తై రెండేళ్లు దాటిపోయినా, నేటికీ ప్రజలు రాళ్ల రోడ్డుపైనే ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రతిరోజూ వందలాది మంది రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ఈ రహదారిపై ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.

**పలుమార్లు విజ్ఞప్తి చేశాం...**

**పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి...**

**అధికారులను కలిశాం...**

**కానీ ఎమ్మెల్యే , అధికారులకు ప్రజల బాధలు కనిపించలేదా?**

ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు నేడు ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారు. అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ఇప్పటికే నిర్మించిన వంతెనకు అనుసంధానంగా రహదారి కూడా పూర్తి చేయలేకపోవడం సిగ్గుచేటు.అంతేకాకుండా ఇదే కొడకండ్ల మండలంలోని పాకాల -- మంచుప్పుల బీటీ రహదారి పరిస్థితి కూడా దారుణంగా ఉంది. రెండు సంవత్సరాల క్రితం బీటీ రోడ్డు వేస్తామని చెప్పి కంకర పోసి వదిలేయడంతో ఆ మార్గంలో ప్రయాణించే రైతులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఈ సమస్య పరిష్కారం కోసం పాకాల గ్రామ రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే.అయినా ప్రభుత్వం గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ స్పందించకపోవడం దురదృష్టకరం. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి కాంగ్రెస్ నాయకులు కేవలం మాటలకే పరిమితమయ్యారు. ప్రజలు వంతెన పూర్తై రెండేళ్లు అయినా రోడ్డు ఎందుకు పూర్తి కాలేదు?పాకాల -- మంచుప్పుల రహదారి పనులు ఎందుకు నిలిచిపోయాయి?రైతులు ధర్నా చేసినా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు? ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ వెంటనే వంతెనకు అనుసంధానంగా బిటి రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయాలి. పాకాల -- మంచుప్పుల బీటీ రహదారి పనులను తక్షణమే పునఃప్రారంభించాలి.ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి.నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. స్థానిక ఎమ్మెల్యే ప్రజల మధ్యకు వచ్చి సమాధానం చెప్పాలి.లేనిపక్షంలో ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరిస్తున్నామని బి ఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ దేశ గాని సతీష్ గౌడ్ అన్నారు.

## మా భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### ఎమ్మార్వో కు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశాం..



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 22**

సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండల కేంద్రానికి చెందినపల్లికొండ గంగయ్య 1075 సర్వే నెంబర్ లో 14 గుంటల స్థలం ఉంది.. అందులో నుండి 1980 సంవత్సరంలో 7.5 గుంటల భూమి కలిగిరి గంగారెడ్డికి అమ్మకం చేసాడు..అదే సర్వే నంబర్ లో దొడ్డవసంత్ రెడ్డి 1990 లో ఆర్. ఓ.ఆర్ .ద్వారా రెండున్నర గంటల భూమి (302.5 గజాల) తన పేరుపై రిజిస్టర్ చేయించుకున్నాడు..అయితే దొడ్డ వసంత్ రెడ్డి 2013 సంవత్సరంలో 208 గజాల దాసరి ఆనందం కు స్థలం విక్రయించాడు.. మిగిలిన 94.5 గజాల స్థలం నుండి 39 గజాలు 2016 సంవత్సరంలో కాలగిరి గంగారెడ్డికి విక్రయించగా అతనికి 55.5 గజాల స్థలం మాత్రమే మిగిలి ఉంది..అయితే 2016 సంవత్సరంలో కాలగిరి గంగారెడ్డి రాయికల్ తహసిల్దార్ కు దొడ్డ వసంత రెడ్డి తన స్థలాన్ని ఇతరులకు అమ్మడం వలన ఆయన పేరును పహాని నుండి తొలగించాలని లేనియెడల ఆయన ఇతరుల స్థలాన్ని ఆక్రమించే అవకాశం ఉందని లేఖ రాశాడు..కానీ రాయికల్ ఎమ్మార్వో వసంత్ రెడ్డి పేరును పహాని నుండి తొలగించకపోవడం వలనఅదే అదునుగా భావించిన ఆయన 2017లో 293 గజాల స్థలం కట్కం రాజేశం కు అమ్మడు.. అందువల్ల పల్లికొండ గంగయ్య కుమారుడునైన పల్లికొండ భూమయ్య అను నేను ఆ స్థలాన్ని పూర్తిగా నష్టపోతున్నాను.. కావున నాయందు దయ తలచి దొడ్డ వసంత్ రెడ్డి పై చర్యలు తీసుకొని నా స్థలాన్ని నాకు దక్కేలా చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు బాధితుడు పల్లికొండ భూమయ్య ఫిర్యాదులో పేర్కొన్నాడు..అధికారులు తనకు న్యాయం చేయాలని తను చాలా పేద కుటుంబానికి చెందిన వాడినని ఆయన అభ్యర్థించాడు స్పందించిన అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేస్తామని తెలిపారు.

## ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులను నియంత్రించాలి

### కలెక్టర్ కి వినతి- బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 22)**

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం( BRSV )రాష్ట్ర పిలుపుమేరకు గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం యందు బీ ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి నాయకులు కేటీ దొడ్డి గాజుల కృష్ణారెడ్డి, కొమ్ము రంగస్వామి, యువరాజు, మాధవ్ తదితరులతో కలిసి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య వినతి పత్రంను అందజేశారు ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు స్కూల్స్ లలో వసూలు చేస్తున్న అధిక ఫీజుల దోపిడీ ని అరికట్టాలి. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టంను అమలు చేయాలనారు ఫీజుల నియంత్రణ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరమైన విఫలమైందని ఆరోపించారు కార్పొరేట్, ప్రయివేట్ స్కూళ్లకు కొమ్ము కాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు విద్యారంగం పట్ల నిర్లక్ష్యం విడనాడి విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా పెంచుతున్న ఫీజుల వలన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు తక్షణమే ఆ ఫీజులను నియంత్రించే విధంగా చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అన్యాయం చేస్తుందని విద్యాశాఖ మంత్రి, స్వయానా ముఖ్యమంత్రి అయినప్పటికీ విద్యా విధానంలో చాలా లోపాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణ చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు ఫీజుల పేరుతో యాజమాన్యాలు చేస్తున్న దోపిడీని అరికట్టి, పేద విద్యార్థులకు భారం లేకుండా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు ప్రభుత్వ బడులను మూసి వేయడం మానుకోవాలని అన్నారు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో ఉన్న 27 పాఠశాలలను 4 వేలకు కుదిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం ఇది విద్యా వ్యవస్థకే సిగ్గుచేటు మాయని మచ్చ. మూర్ఖత్వపు ఆలోచన దీన్ని తక్షణమే విరమించుకోవాలి అని అన్నారు ఈ రాష్ట్రంలో ఉన్న పదివేల కోట్లకు పైగా విద్యార్థులకు ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఫీజుల నియంత్రణ చట్టంను అమలు చేయకపోతే భవిష్యత్తులో బీఆర్ఎస్వి విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా నాయకులు గాజుల కృష్ణ రెడ్డి, కొమ్ము రంగస్వామి, యువరాజు, మాధవ్, ఇమ్రాన్, వికాస్, ప్రవీణ్, తిరుమలేష్, నరేష్, రాజు, రమేష్, మహేష్, రాజేష్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో శాశ్వత నివాసాలు

### -ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 22 :**

సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా శాశ్వత నివాసాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సోమవారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు గృహ సదుపాయం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలు శాశ్వత నివాసాలు పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. పేద ప్రజలకు గృహ సదుపాయం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో ఎన్నో కుటుంబాలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారికి శాశ్వత నివాస సౌకర్యం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, లబ్ధిదారులు మంజూరు అయిన ఇళ్లను త్వరితగతిన నిర్మించుకుని కుటుంబాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన గృహ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదల గృహ అవసరాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన ఒక్క లబ్ధిదారుడు కూడా నష్టపోకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల అభివృద్ధి అధికారి కె.ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం

**మాజీ మంత్రి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్**

**కల్వకుంట్ల తారక రామారావు**



**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 22:**
బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు,ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుతో పాటు కలిసి పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య,శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రావు,మాజీ ఎంపీ మాలోతు కవిత, వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి,రాష్ట్రనాయకులు,తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదు

**ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని 50 వేలు లంచం తీసుకున్నానని రుజువు చేస్తే దేనికైనా సిద్ధం.**

**16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నల్లపు శ్రీనివాసులు.**



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 22):**
గత కొన్ని రోజుల క్రితం ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని 50 వేలు లంచం తీసుకున్నాను అని కొంతమంది తెలియని వ్యక్తులు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అలాంటిది ఏదైనా రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని కాంగ్రెస్ పార్టీ నాయకులు 16 వ వార్డు ఇన్చార్జి నల్లపు శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఇలాంటివి సహించవని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన విడతలవారీగా కట్టుకున్న వారికే బిల్లులు వస్తాయని తెలిపారు. కొంతమంది కొంతమంది నా ఎదుగుదలకు ఓర్వలేక తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం, పరువుకు భంగం కలిగించడం మంచిది కాదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

**నేటి ప్రజావాణికి మొత్తం 60 దరఖాస్తులు.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 22)**
గద్వాల జిల్లాలోని ప్రజావాణికి వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం ప్రజావాణికి మొత్తం 60 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే వివిధ ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిష్కరిస్తే, ప్రజలు చిన్న చిన్న సమస్యలకు ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు అధికారుల శుభాకాంక్షలు

**జనగణన - 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం**

**మర్యాద పూర్వకంగా కలిసిన డోర్స్ అధికారులు**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 22**
జనగణన -2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించి.. రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. జనగణన-2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9వ తేదీన ముగియగా, రాష్ట్రస్థాయిలో కచ్చితత్వ వివరాల నమోదు, ప్రక్రియ సరిగా పూర్తి చేయడం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ రాజన్న సిరిసిల్ల (డోర్స్) తరఫున జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో డోర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు వెంటనే హెల్త్ కార్డ్స్ అందించాలి

**టి.టి.యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండికొప్పుల రవి, దూస మధు**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 22**
: ఉద్యోగ,ఉపాధ్యాయులకు వెంటనే హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి. టి. యు) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండికొప్పుల రవి, దూస మధులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.. ఎంప్లాయ్ హెల్త్ ట్రస్ట్ ను ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించకపోవడంతో కార్పొరేట్ హాస్పిటల్స్ చికిత్స విషయంలో ఉద్యోగులతో సహకరించకపోవడంతో ఆర్థిక సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు..గత నెలలో ఉద్యోగుల మూల వేతనం నుండి 1.5 శాతం కోత విధించిన మరియు ఈ నెల వేతనంలో కూడా కోత విధించారని అయిన ప్రభుత్వం స్పష్టమహిన విధానాలను రూపొందించక పోవడం శోచనీయం అని అన్నారు. గత 15 రోజుల్లో పదుల సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ కారణాలతో మరణించారని వారి కుటుంబాలని కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.వెంటనే నిర్దిష్టమైన విధివిధానాలు రూపొందించి హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని కోరారు

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం,22జూన్(మీడియా టుడే)-:**
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ కొరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. గ్రామంలో మత్తు పదార్థాల నివారణకు విద్యార్థులు సహకరించాలని తెలిపారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు నవిన్, అంగన్వాడీ టీచర్లు కవిత,సవిత, శకుంతల,కొండలమ్మ,స్వర్ణ కుమారి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్లు తప్పనిసరిగా విధులకు హాజరవ్వాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్గొండ, జూన్ 22 (మీడియా టుడే):**
సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులను బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్ తోపాటు, కొంతమంది అధికారులను కూడా ఓటరు జాబితా సమగ్ర సవరణకు నియమించడం జరిగిందని, వీరందరూ తప్పనిసరిగా ఎన్నికల విధులలో పాల్గొనాలని, ఎవరికి విధుల నుండి మినహాయింపు ఉండదని ఆదేశించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పై సమీక్షించేందుకు గాను ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, ఐఏఎస్ అధికారి గౌరవ్ ఉప్పల్ ఈనెల 24న జిల్లాకు రానున్నారని, అందువల్ల ప్రజా పాలనకు సంబంధించి అధికారులందరూ అందుబాటులో ఉంటూ వారి శాఖ ద్వారా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో చేపట్టిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నివేదిక సమర్పించాలన్నారు. అలాగే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, విజయ గాథలు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు కూడా ఈ సమావేశానికి హాజరుకావాలని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి హ్యం రోడ్ల శంకుస్థాపన నిమిత్తం జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన నివేదికను వెంటనే సిపిఓ కు సమర్పించాలని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను కూడా చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు నెలాఖరులోగా టూర్ డైరీలు సమర్పించాలని, హాస్టల్ల తనిఖీతో పాటు, ఆహార భద్రతపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశాల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పైలెట్ పద్ధతిన చేపట్టిన మిర్యాలగూడ నక్ష కార్యక్రమం పురోగతి, భూసేకరణ, ఇందిరమ్మ ఇండ్ల పై కలెక్టర్ సమీక్షించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఇతర అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# హుస్నాబాద్ శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకి బాలుర, బాలికల హాస్టల్ల నిర్మాణానికి ఈసి ఆమోదం

**ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి కీలక నిర్ణయం - ఉపకులపతి ఆచార్య ఉమేశ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 22 :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల వసతి గృహాల సౌకర్యాల కల్పనకు కీలక అడుగు పడింది. శాతవాహన విశ్వవిద్యాలయం 86వ కార్యనిర్వహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, ఇంజినీరింగ్ కళాశాలలో బాలుర, బాలికల హాస్టల్ నిర్మాణ పనులకు అధికారికంగా మొదలుకానున్నాయని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ తెలిపారు.ప్రతి హాస్టల్ నిర్మాణానికి రూ.7.28 కోట్ల అంచనా వ్యయంతో రెండు బాల, బాలికల వసతి గృహ నిర్మాణానికి మొత్తం 14.56 కోట్లు అంచనా వ్యయం తో పనులను చేపట్టాలని నిర్ణయించి, నిర్మాణ బాధ్యతలను తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (౧+జుఔ×ణజ) కు అప్పగించారు.హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెం.132/1లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ భూమిలో వసతి గృహాల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రణాళిక, డిజైనింగ్, నిర్మాణ పర్యవేక్షణ, ఈ-టెండర్ ప్రక్రియ నిర్వహణతో పాటు పనులను వేగవంతంగా ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆచార్య ఉమేశ్ ఆదేశించారు.ఈ నిర్మాణాలకు అవసరమైన నిధులను తెలంగాణ ప్రభుత్వం దశలవారీగా విడుదల చేయనుందని, పనులను 2027 జూన్ 30 గడువు నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ హాస్టళ్ల నిర్మాణం పూర్తయితే హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం మరింత సులభతరం కానుందని వసతి గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమాత్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# గద్వాల పోలీస్ శాఖ ప్రజావాణి కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణ

**జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 22 )**
జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్కిల్ అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. తద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం పెరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కళ్ళమ్ (దొడ్డి) కి నిప్పుపెట్టడం 01, ప్లాట్ల ఆక్రమణకు సంబంధించినది 01, గొడవలకు సంబంధించినవి 02, భూ వివాదాలకు సంబంధించినవి 15,ఇతర అంశాలకు సంబంధించినవి 02 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు

# రైతుల మరణాలను కేటీఆర్ రాజకీయాల కోసం వాడుకుంటున్నారు

**ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్22**
రైతుల మరణాలను కేటీఆర్ రాజకీయాల కోసం వాడుకుంటున్నారు అని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు.డీసీసీ కార్యాలయంలో నూతన మండల అధ్యక్షులకు, ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షుడికి నియామక పత్రాలను డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, జిల్లా నేతలతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అందిచారు , సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ బలోపేతం కోసం ఇటీవల ఎంపికైన ఆదిలాబాద్ జిల్లా మండల మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు నియామక పత్రాల అందిచారు. ఆదిలాబాద్ డీసీసీ కార్యాలయంలో సోమావారాం ఈ కార్యక్రమన్ని ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందిచారు .అనంతరం ప్రమాణస్వీకారం చేయించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్ కమిట్ చైర్మన్ బోరంచు శ్రీకాకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల మరణాలను కేటీఆర్ రాజకీయాల కోసం వాడుకుంటున్నారని తీవ్రంగా ఖండించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ. 349 కోట్ల జొన్నలు కొనుగోలు చేస్తే, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలో రూ. 800 కోట్ల విలువైన జొన్నలను కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 50,000 ఉద్యోగాల భర్తీతో పాటు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ తన చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. కొత్తగా నియమితులైన అధ్యక్షులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ , మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత ,మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి , మాజీ డీసీసీ సాజిద్ ఖాన్ , ఇచ్చోడ ఆత్మ కమిటీ చైర్మన్ కౌడాల నారాయణ,మాజీ డిసిసిబి చైర్మన్ దామోదర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ గారు, మాధవ్ పటేల్ , జనరల్ సెక్రటరీలు గౌలి సంజయ్, దేవిదాస్ చారి గారు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో ప్రజా రవాణాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా

# ఏర్పాటు ఐన భారతరత్న అంబేద్కర్ విగ్రహం



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 22:**
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో గల,గరిడేపల్లి టు అలింగపురం 100 ఫీట్లు గల ఆర్ అండ్ బి రోడ్డు డివైడర్ మధ్యలో ఏర్పాటు చేయబడిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ప్రజా రవాణా వ్యవస్థకు ఎలాంటి ఇబ్బంది లేదు అని, ట్రాఫిక్ కూడా ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయబడి ఉన్నది అని, స్టాచ్యూ ఆఫ్ ఈ క్వాలిటీ, కులరహిత సమాజం కోసం పోరాడిన, భారత రాజ్యాంగశీ రచించిన మహానుభావుడి విగ్రహం, దేశ ప్రజలకే దేవుడితో సమానం అని అలాంటి విగ్రహం గరిడేపల్లి మండల కేంద్రంలో ఉండడం ఊరికే గర్వకారణం అని గరిడేపల్లి గ్రామ ప్రజలు అభిప్రాయం ప్రకారం ఈరోజు సూర్యాపేట కలెక్టరేట్లో జరిగే ప్రజావాణి లో గరిడేపల్లి గ్రామ ప్రజల తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గరిడేపల్లి జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ప్రకటనలో తెలిపారు. ప్రజావాణిలో పాల్గొన్న అనంతరం ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి, రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ మాట్లాడుతూ కుల రహిత సమాజం పై పోరాడిన, సమస్త భారత జాతికి రాజ్యాంగాన్ని అందించి, దేవుడితో సమానంగా చూసేటటువంటి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా గడేపల్లి మండల కేంద్రంలో ఉండడం, ప్రపంచ దేశాల్లో కూడా వారి యొక్క విగ్రహాలు, మ్యూజియంలో వారి యొక్క జీవిత చరిత్రపై కొని ఆడుతుంటే, మనదేశంలో ఇప్పటికీ ఆ మహానుభావుండిని కొందరి స్వార్థపరులు కావాలని కులానికి అంటగట్టి, కుల ఫీలింగ్ తో కావాలనే ప్రతిసారి అంబేద్కర్ గారి విగ్రహాన్ని అడ్డుకోవడం జరుగుతుందని, ప్రజా ఆమోదంతో ఏర్పాటై ప్రజా రవాణా వ్యవస్థకు ఎలాంటి ఆటంకం లేకకుండా ఉన్న ఆ మహానుభావుడు విగ్రహం జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఎంతటి ఉద్యమానికైనా, ఎంతటి త్యాగాల కైనా వెనకడుగు వేసే ప్రసక్తి లేదని, ప్రపంచంలో ఎక్కడ విగ్రహం పెట్టినా రోడ్డు మీదనే ఎవరికి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేస్తారని, ఒక వ్యక్తి కావాలని కోర్టుకి, తప్పుడు సంకేతాలు పంపి, కోర్టు సమయం వృధా చేస్తూ, అధికార బలం, అండ బలంతో, ప్రతిసారి విగ్రహానికి ఆటంకాలు సృష్టిస్తున్నాడని, గతంలో అతని పైనే అట్రాసిటీ కేసు183/2022 ఉన్నది అని, కూడా ఇదంతా కూడా దేశద్రోహం కిందికి వస్తుందని, ఎవరు కూడా ఇలాంటి దుర్మార్గ పనులు చేయకూడదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిశీలన చేసే ఇక మీద అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండ రక్షణ కల్పించాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి చంద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్ మాదిగ,పాలకీడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పోతుగంటి మధు మాదిగ,జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, గ్రామ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్, నందిపాటి రవీందర్, బచలకూరి నాగార్జున, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగార్జున, మాజీ వార్డ్ మెంబర్ పిట్ట నరసయ్య,మచ్చ విష్ణు, మాతంగి నరసింహ మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

## ఆస్థి కోసం మంట కలిసిన మానవత్వం

**మాయ మాటలు చెప్పి అత్త మామ ఆస్తి కాజేసిన కోడలు...**

**తల్లిదండ్రులకు ఆవాసం కల్పించి అన్నం పెడుతున్న కూతురు...**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 22 )**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ఆర్.కృష్ణమూర్తి నాగరత్నమ్మకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు,కిరాణా వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు.గత కొన్ని సంవత్సరాల క్రితం ఇద్దరు కుమారులు పెద్ద కోడలు మరణించారు.పెద్ద కుమారుడికి పిల్లలు లేకపోవడంతో చిన్న కుమారుడు కోడలుకి ఇద్దరు సంతానం,చిన్న కోడలు గీత సానుకూలంగా ఉంటూ మాయమాటలు చెప్పిన అత్త మామ ఆస్తి తన కుమారుడు (మనవడు) పేరు పై రాయించుకుని అత్తమామలను బయటకు గెంటేసింది.వృద్ధ దంపతులు ఎక్కడికి వేళ్ళలో దిక్కు తోచనిస్థితిలో వాళ్ళ పెద్ద కుమార్తె దగ్గర కాలం వెళ్ళదిస్తున్నారు.ఇట్టి విషయాన్ని గతంలో జిల్లా కలెక్టర్ దగ్గగ విన్నవించుకున్నారు.అయిన న్యాయం జరగలేదని ఈరోజు 2వ సారి ప్రజావాణి లో కలెక్టర్ దగ్గర తన గోడును చెప్పుకున్నారు.ఎలాగైనా సరే మాకు జీవనభృతి కల్పించి మమ్మల్ని ఆదుకునేటట్లు చేయాలని విన్న వించుకున్నారు.

## కళ్యాణ మండపానికి విరాళంగా అందజేశారు



**నడిగూడెం, జూన్ 22(మీడియా టుడే)–:** మేకల బిక్షం జ్ఞాపకార్థం వారి కుమారుడు మేకల గంగరాజు, నవీన దంపతులు రూ.10,116 సోమవారం నడిగూడెంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, సభ్యులు వందనపు సూర్యప్రకాశరావు, కొండా వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అప్పారావు, దయాకర్, చెన్నూరు వెంకటేశ్వర్లు, వందనపు మోహన్ రావు, లోకేశ్వరరావు, మహేష్, మూర్తి, ఉపేందర్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో ప్రాధమిక పాఠశాల పునఃప్రారంభం



**మీడియా టుడే, జూన్22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాధమిక పాఠశాలను సోమవారం రోజున మండల విద్యాధికారీ కె మహదేవ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంతోష లు పునఃప్రారంభం చేయడం జరిగింది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య యాదవ్ విద్యార్థులచే జాతీయ గీతాలాపనతో రెండు సంవత్సరాలుగా మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత విద్యతపాటుగా దుస్తులు, పుస్తకాలు,షూస్, మధ్యాహ్నం భోజనం మరియు ప్రభుత్వం అందించే పథకాలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి వినతిపత్రం అందచేస్తామని అన్నారు. పాఠశాల పునఃప్రారంభానికి కృషి చేసిన ఎంఈఓ,పాఠశాల హెచ్ఎం, గ్రామ యువతకు, గ్రామ సర్పంచికీ విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొలనుపాక జడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**మీడియా టుడే, జూన్22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)ప్రాంగణంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జైన్ ట్రస్ట్ వారి అజిత్ పార్శ్వ యువ సంఘటన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైన్ ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆమె విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు. అనంతరం గొంగిడి సునిత మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు నోట్ పుస్తకాలు, విద్యా సామగ్రి ఎంతో అవసరమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న జైన్ ట్రస్ట్ ప్రతినిధులను ఆమె అభినందించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జైన్ ట్రస్ట్ ప్రతినిధులు, అజిత్ పార్శ్వ యువ సంఘటన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌ని కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

### “రాజ్యాధికార సమరభేరి” ఆహ్వాన పత్రిక అందజేత



**మీడియా టుడే, జూన్22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జూలై 5వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయబోతున్న “రాజ్యాధికార సమరభేరి” సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి సభకు రావాలని కోరారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,బీసీ ఉద్యమం నడుస్తున్న తీరుపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్,రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

## నషాముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 22** :నషాముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మద్యపానం మరియు ఇతర వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత వ్యసనాలకు దూరంగాఉండిఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా సమాజాన్ని వ్యసనరహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వసంతకుమారి, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మధుసూదన్,జిల్లా బీసీ అధికారి ఇందిరా,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సుకీర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడమే మనందరి లక్ష్యం

**మాదకద్రవ్యాలను కొనుగోలుచేయడాన్ని**

**అక్రమ రవాణాను వ్యతిరేకిద్దాం బి నిర్మూలన చేద్దాం**

**పోటు వసంత లక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 22:** యువకులు, పిల్లలు మాదక ద్రవ్యాలను సేవించటం వలన ఆరోగ్య సమస్యలతో పాటు, సామాజిక ఆర్థిక నష్టాలు సంభవించి కుటుంబ వ్యవస్థ కూడా చిన్నా భిన్నం అవుతోందని, కావున వాటికి మనందరం దూరం గా వుండాలని అంగన్వాడి సూపర్వైజర్ పోటు వసంత లక్ష్మి, గ్రామ పంచాయతీ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య లు అన్నారు.ఈరోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో ముందుగా నష ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమం లో వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించేవారికి అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు వస్తాయని ముఖ్యంగా గుండె జబ్బులు, మెదడు పని చేయక పోవడం, నాడీ వ్యవస్థ దెబ్బ తినడం, మరియు మానసిక రుగ్మతలు కూడా వస్తాయని వారు అన్నారు. మరియు సామాజికంగా కూడా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యంగా కుటుంబంలో భార్యాభర్తల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు వచ్చి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం కూడా ఉన్నదని వారు అన్నారు.మత్తుకు బానిసలు అయిన వారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా,దొంగతనాలు చేయడం,మత్తులో ఉండి తాము ఏమి చేస్తున్నామో,అర్థం కాక హింసాత్మక చర్యలకు పాల్పడం పరిపాటిగా మారిందని,దీనివలన నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు యువకులతో పాటు అందరూ కూడా మాదక ద్రవ్యాలు సేవించకుండా,వాటికి దూరంగా ఉంటే, సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండటం పాటు,వారి కుటుంబాలు కూడా మంచిగా ఉంటాయని, సమాజానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూ. పిచ్చయ్య, ఎ. బాల సైదిరెడ్డి,అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ జంగం అనిత అమరారపు సత్యవతి, మధుసూదన్, సజ్జన్, వెంకటేశ్వర్లు, జనార్ధన్, అమలారాణి, నాగయ్య, గోవిందయ్య, ఏడుకొండలు, మధు,గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పెద్దన్నగా సీఎం రేవంత్ రెడ్డి

**- తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య,**

**చైర్మన్ వీరయ్యతో కలిసి దివ్యాంగుల సమ్మేళనంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్22** ఆదిలాబాద్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రత్యేక అతిథిగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ..తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి కొత్త దిశ లభించిందన్నారు. దివ్యాంగులకు పెద్దన్నలా అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల కల్పన, విద్యా అభివృద్ధి, సామాజిక భద్రత కోసం ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. కోర్టు ఉద్యోగాలు, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, జాబ్ పోర్టల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు, ఆధునిక సహాయ ఉపకరణాల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లలో రిజర్వేషన్లు వంటి కార్యక్రమాలు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతోనే అమలవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, అధికార యంత్రాంగం సహకారంతో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి వారి సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. దివ్యాంగుల ఆర్థిక, సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి దివ్యాంగ కుటుంబం అభివృద్ధి చెందే వరకు తమ కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. దివ్యాంగుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. సమాజంలో దివ్యాంగులు గౌరవప్రదంగా జీవించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు,దివ్యాంగులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కోట అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**మీడియా టుడే, జూన్22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కోట అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావుని ఘనంగా స్వాగతం పలికిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి.చారిత్రాత్మకమైన కోట భువనగిరి పర్యాటకుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుంది. ప్రతినిత్యం యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యాటక కేంద్రం అభివృద్ధి చెందే విధంగా పనులు జరుగుతున్నాయి.మంత్రితో కలిసి భువనగిరి కోట రూమ్ పనులను పరిశీలించారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధి చెందితే ఇక్కడ ఉపాధి కూడా అభివృద్ధి చెందుతుందని తద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పన జరుగుతుందని బోనగిరి నియోజకవర్గం అభివృద్ధికి పర్యాటక రంగం చేసే పనులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కాంట్రాక్టర్ అలసత్వం వహించ కుండా నాణ్యమైన పనులను పూర్తి చేయాలని, అలనాటి కట్టడాలను చూసేందుకు దేశ విదేశాల నుండి కూడా పర్యాటకులు భువనగిరి కోటకు వస్తారని తెలిపారు.

# కాంటాక్ట్ విధానం రద్దు చేయాలి కార్మికులను పర్మినెంట్ చేయాలి

**తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు**



**మీడియా టుడే, జూన్22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంటాక్ట్ విధానం రద్దు చేసి మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు అన్నారు.సోమవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని ఏళ్ల తరబడిగా మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులుగా మున్సిపల్ పట్టణాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకీ వచ్చేముందు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి కనీస వేతనాలు కార్మిక చట్టాలు సౌకర్యాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారు అట్టడుగు కులాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు సంబంధించిన వారు పనిచేస్తున్నారని ప్రతిరోజు లేవగానే గ్రామ ప్రజలు భక్తి పేరుతో దేవాలయాలకు వెళ్లి ప్రార్థనలు చేస్తున్నారు.కానీ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు లేవగానే గ్రామ కుడళ్ళ వద్ద ప్రజలు తమ ఆరోగ్యాల కోసం మూఢనమ్మకాలతో నిమ్మకాయలు మిరపకాయలు వేసి తిప్పేసిన వాటిని కూడా శుభ్రం చేస్తూ ప్రజలను కాపాడుతున్నారని ఇలాంటి కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని వెంటనే అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వాలని బెనిఫిట్స్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రుణ సౌకర్యం కల్పించాలని యూనిఫాం పనిముట్లు అధికారుల వేధింపులు ఆపాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేనియెడల కార్మికులను సమీకరించిన ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మాయ కృష్ణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రామచందర్ ఎల్లయ్య రవి కొండయ్య బిక్షపతి లక్ష్మమ్మ లింగమ్మ శోభ రోజా శ్యామల యాదమ్మ వరమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# “నారీ-భేరి” సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క మల్లు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, ఈ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.పదేళ్లుగా ఇళ్ల కోసం ఎదురుచూసిన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయంతో అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి 2,000 చొప్పున ఇళ్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, ఐదేళ్లలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1 లక్ష కోట్ల రుణాలు అందించడమే లక్ష్యమని, కేవలం రెండున్నరేళ్లలోనే రూ.67 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వడ్డీ లేని రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణం, మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ కేంద్రాల నిర్వహణలో మహిళలకు అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని వివరించారు.గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి మహిళా నాయకురాలికి పార్టీ అండగా ఉంటుందని, సమయం వచ్చినప్పుడు కష్టపడిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో మహిళలు చురుగ్గా పాల్గొని అర్హుల ఓట్లు నమోదు అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### - నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్22**

జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెల్లో నివసించే అర్హులైన పేదలందరికీ రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని తెలిపారు. రెండో దశలో మంజూరైన ఇండ్లు, దరఖాస్తుల పరిశీలన, అనుమతించిన ఇండ్లు, ఎంపీడీవో లాగిన్ ల నుండి కలెక్టర్ లాగిన్లకు పంపిన ఇండ్లు, తదితర వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజు వారీగా సంబంధిత రిపోర్టులన్నీ తమకు అందజేస్తూ ఉండాలని వివరించారు. ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి: చిలుకూరు ఎస్ఐ హనుమాన్ నాయక్

**చిలుకూరు జూన్22(మీడియా టుడే ):**




యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్ అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు.చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల బారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణ ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు,ఏఎస్ఐ వెంకటేశ్వరరావు ,హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ,కానిస్టేబుల్ సలీం,తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయ పునః ప్రతిష్ట లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**చిలుకూరు :-జూన్ 22(మీడియా టుడే )**



చిలుకూరు మండలం చెన్నారి గూడెం గ్రామంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ ప్రారంభించారు మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ముస్లిం బాబా అయినటువంటి ప్రతిష్టించి దేవునిగా ఆరాధించడం మతసామరస్యానికి ప్రతిక అని కమిటీసభ్యులను కొనియాడి, అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న యువతీ యువకులను, గ్రామస్తుల అభినందించారు దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని హామీ ఇచ్చారు తదనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టపాక లింగరాజు, మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు గంట శీను, పుట్టపాక కొండయ్య, జోనబోయిన బిక్షం, కమిటీ సభ్యులు కమతం బుచ్చమ్మ, లక్ష్మి , సంపతి వెంకన్న, కోటయ్య గ్రామ పెద్దలు, యువతియువకులు తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదికలలో విత్తనమేళా

### రైతు సోదరులకు అందుబాటులో విత్తన పంపిణీ

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ప్రతి రైతు వేదికలలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా విత్తనమేళా నిర్వహిస్తున్నట్లు ఏవో సాయి శివ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 23 తేదీ నుండి ఎర్రుపాలెం మండలంలోని అన్ని రైతువేదికలలో పలు రకాల విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వరి విత్తనాలు మరియు అపరాలు మన మండలంలో అందుబాటులో ఉన్న అన్ని విత్తనాల ప్రైవేటు డీలర్స్ మరియు సహకార సంఘాలలో అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. నానో యూరియా మరియు నానో డిఏపి కూడా అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్విని చేసుకొని విత్తనమేళలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు

## కల్లూర్ గ్రామంలో గోదాం నిర్మాణానికి ప్రొసీడింగ్స్ కాపీ అందజేసిన విఠల్ రెడ్డి

**కుంటాల జూన్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



గ్రామ అభివృద్ధికి మరో అడుగు ముందుకు పడింది. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కోసం గోదాం నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ కాపీని ఎమ్మెల్యే కుంటాల మండలం కల్లూర్ గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విఠల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోదాం నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.గోదాం నిర్మాణం పూర్తయితే రైతులు తమ పంటలను భద్రంగా నిల్వ చేసుకునే అవకాశం లభిస్తుందని, మధ్యవర్తులపై ఆధారపడకుండా మెరుగైన ధరలు వచ్చే వరకు పంటలను నిల్వ ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో మోడీ 12 సంవత్సరాల సుపరిపాలనపై అవగాహన కార్యక్రమం




**మీడియా టుడే,జూన్ 22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి చేసుకున్న 12 సంవత్సరాల సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న అధికారులకు మరియు మేధావులకు వివరిస్తూ ప్రత్యేకంగా విడుదల చేసిన జాగృతి పత్రికను పంచుతూ పర్యటించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం “అంత్యోదయ” లక్ష్యంతో దేశంలోని చిట్టచివరి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేసిందన్నారు. గత 12 సంవత్సరాలలో పేదలకు ఉచిత రేషన్, ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య సేవలు, రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిందని వివరించారు.అలాగే డిజిటల్ ఇండియా, యూపీఐ చెల్లింపులు, మౌలిక వసతుల అభివృద్ధి, వందే భారత్ రైళ్లు, జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ విద్యుత్ రంగ అభివృద్ధి వంటి కార్యక్రమాలు దేశ ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు దేశ సమైక్యత, సాంస్కృతిక వైభవాన్ని మరింత బలోపేతం చేశాయని తెలిపారు.ఈ సమావేశంలో మేధావులు, వివిధ రంగాల ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన తుమ్మల మురళీధర్ రెడ్డి, మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.”సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్ -- సబ్కా ప్రయత్న్” అనే నినాదంతో మోడీ ప్రభుత్వం దేశాన్ని వికసిత భారత్ దిశగా ముందుకు నడిపిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కిసాన్ కార్యదర్శి బందారు సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో విత్తన మేళాలు

### ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలపై ప్రత్యేక దృష్టి



**మెదక్ మీడియా టుడే జూన్ 22**

రాష్ట్రవ్యాప్తంగా 2,601 రైతు వేదికల్లో జూన్ 23 నుండి 30 వరకు నిర్వహణఒకే వేదికపై రైతులకు నాణ్యమైన విత్తనాలుఎంపిక చేసిన ఏడు రకాల వరిసన్నరకాలు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల,కూరగాయ విత్తనాలు రైతులకు అందుబాటులోనానో యూరియా, నానో డీఏపీ కూడా అందుబాటులోఎల్‌నినో పరిస్థితులకు అనగుణంగా పంటల ఎంపికపై అవగాహన, విత్తనలభ్యతధ్రువీకరించిన విత్తనాల అమ్మకాలతో అధిక దిగుబడుల సాధనప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వర్షాభావ పరిస్థితులను తట్టుకునే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో పప్పు జాతి పంటలను, నూనె గింజ పంటలను, చిరుధాన్యాలు. కూరగాయ పంటల సాగును రైతులను ప్రోత్సహించే దిశగా రైతులకు ఆయా పంటలకు సరైన విత్తనాలను, నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై అందుబాటులో ఉంచుటకు ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని రూపొందించారుఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలలో ఈనెల 23వ తేదీ నుండి 30 తేదీ వరకు విత్తన మేళాలు నిర్వహించనుందిరైతులు తమ అవసరాలకు అనుగుణంగా వివిధ పంటల ధ్రువీకరించిన విత్తనాలను సరసమైన ధరలకు కొనుగోలు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రైతులకు నాణ్యమైన విత్తనాలే అందేలా వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.విత్తన మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్య పంటల విత్తనాలతో పాటు నువ్వులు, వేరుశెనగ వంటి నూనె గింజల పంటల విత్తనాలు, వివిధ రకాల చిరుధాన్యాలు, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయి.అలాగే సమగ్ర పోషక యాజమాన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను కూడా రైతుల కొనుగోలుకు అందుబాటులో ఉంచుతున్నారు.రైతుల అభిరుచులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని బీపీటీ--5204, ఆర్‌ఎన్‌ఆర్--15048 (తెలంగాణ సోనా), జైశ్రీరామ్, కేఎన్‌ఎం--1638, కేఎన్‌ఎం --7715, డబ్ల్యూజీఎల్--44, హెచ్‌ఎంటీ సోనా వంటి సన్న రకాల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు.విత్తన మేళాల సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ, శాస్త్రవేత్తలు రైతులకు విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సమగ్ర పంట యాజమాన్యం, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, చీడపీడల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.అంతేకాకుండా ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపికపై కూడా రైతులకు మార్గదర్శకాలు అందించనున్నారు.విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను కొనుగోలు చేసి శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఐఏఎస్ కోరారు.“నాణ్యమైన విత్తనం -- అధిక దిగుబడికి పునాది” అనే లక్ష్యంతో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.

# ఆదిలాబాద్ రైతులకు తీపి కబురు

### మొక్కజొన్నకు రూ.11.22 కోట్లు, జొన్నకు రూ.83.46 కోట్ల విడుదల

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్22**

జిల్లాలోని రైతాంగానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుభవార్త అందించారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసిన మొక్కజొన్న, జొన్న పంటలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేస్తున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 3,819 మంది రైతుల నుంచి ప్రభుత్వం మద్దతు ధరతో 2.19 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్నను కొనుగోలు చేసింది. దీని మొత్తం విలువ రూ.52.63 కోట్లు. ఇందులో మొదటి విడతగా రూ.31.08 కోట్లను 2,624 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.మిగిలిన రూ.21.55 కోట్లలో భాగంగా తాజాగా రెండో విడతగా రూ.11.22 కోట్లు ప్రధాన కార్యాలయం నుంచి జిల్లాకు విడుదలయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన రూ.10.33 కోట్లు కూడా అతి త్వరలో విడుదల కానున్నాయని తెలిపారు.జిల్లాలో 25,591 మంది రైతుల నుంచి రూ.270.59 కోట్ల విలువైన 7.31 లక్షల క్వింటాళ్ల జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.83.46 కోట్లను విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిగిలిన బకాయిలను కూడా దశలవారీగా త్వరలోనే చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.తాజాగా విడుదలైన మొక్కజొన్న నిధులు రూ.11.22 కోట్లు, జొన్న నిధులు రూ.83.46 కోట్లు నేటి (జూన్ 22) నుంచే రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేఫ్ట్ (చీజుఖీ), ఆర్టీజీఎస్ (=+ూ) ద్వారా నేరుగా జమ చేయడం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.రైతులందరూ తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు లేదా మార్క్‌ఫెడ్ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై విచారణ జరపాలి

### - జిల్లా కలెక్టర్ కు కర్నె బాబురావు వినతి.



**మణుగూరు,జూన్ 22( మీడియా టుడే):**

పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం, పాఠశాల విద్యా నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. పలు ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రుల కమిటీ, డీఈవో అనుమతి లేకుండానే 25 నుంచి 50 శాతం వరకు ఫీజులు పెంచుతున్నాయని, విద్యాహక్కు చట్టం ప్రకారం నోటీసు బోర్డుపై ఫీజు వివరాలను ప్రదర్శించడం లేదని పేర్కొన్నారు. అలాగే కొన్ని పాఠశాలలు నిర్దిష్ట పుస్తక స్టాళ్లతో కుమ్మక్కై తల్లిదండ్రులను అక్కడే పుస్తకాలు కొనుగోలు చేయాలని బలవంతపెట్టి మార్కెట్ ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.ఈ వ్యవహారంపై తక్షణ విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, పుస్తక స్టాళ్లతో కుమ్మక్కైన విద్యాసంస్థలపై విచారణ జరిపి లైసెన్సులు రద్దు చేయాలని కర్నె బాబురావు డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో ఫీజు వివరాలను నోటీసు బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని, జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేసిన సర్క్యులర్ మేరకు యూనిఫాంలు, పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను పాఠశాలల్లో విక్రయించకుండా కఠినంగా అమలు చేయాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం



**మీడియాటు డే యాదాద్రి భువనగిరి జూన్ 22:**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట లో ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు కాకుండా శాయశక్తుల కృషిచేసిన నకిరేకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటానికి సోమవారం సుభాష్ సెంటర్లో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలోవిజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాలుష్యకారకమైన అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా రామన్నపేట, కోమ్మాయిగూడెం, సిరిపురం,వెల్లంకి, బోగారం,పెద్ద కాపర్తి మండల ప్రజలు, అఖిలపక్షాలు చేసిన ప్రజా పోరాటానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అండాదండగా నిలబడి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాకుండా అడ్డుకున్నారని వారన్నారు.ఇప్పుడు రామన్నపేట ప్రజలు ఊపిరిపీల్చుకున్నారనిమాకు ప్రధాన నాయకులు ఉన్నారని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జింకల ప్రభాకర్ గోదాస పృధ్వీరాజ్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ జెల్ల వెంకటేశం ఎక్స్ ఎంపీటీసీ ఎండీ రెహన్,సాల్వేర్ అశోక్, వనం చంద్రశేఖర్, ఉపసర్పంచ్ మోటే రమేష్ వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో జనరల్ వసంతరావు

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్22**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో జనరల్ వసంతరావు అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉట్నూర్ మండలం కేసులగూడా గ్రామానికి చెందిన కొడప పోషుబాయ్ బాయి తనకి అటవీ అంగన్వాడి ఆయా గా నియమించమని అర్జీ ,నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ నారాయణ తనకి బోర్ వెల్ మంజూరు కొరకు అర్జీ కోరారు. ఇంద్రవెల్లి మండలం హారకపూర్ గ్రామానికి చెందిన పూల్సింగ్ తనకి పిండి గిర్నీ లోన్ మంజూరు కల్పించామని అర్జీ కోరారు,భీంపూర్ మండలం బాగువాన్ పూర్ గ్రామానికి చెందిన కళ ముక్తా బాయి తనకి పోడు పట్టా ఇప్పించమని అర్జీ .వాంకిడి మండలం సోనాపూర్ గ్రామానికి చెందిన సంతోషి తనకి ఏదైనా ఆశ్రమ పాఠశాలలో వర్కర్ గా నియమించమని కొరకు దరఖాస్తు పెట్టారు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 26న పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు

**- విజయవంతం చేయాలి**

**- జిల్లా అధ్యక్షుడు జట్ల భాస్కర్ పిలుపు**



**నారాయణఖేడ్, జూన్ 22:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో రాష్ట్ర స్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సు నిర్వహించనున్నట్లు సంగారెడ్డి--మెదక్ జిల్లా అధ్యక్షుడు జట్ల భాస్కర్ తెలిపారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జట్ల భాస్కర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంఘం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సంఘ బలోపేతం కోసం ఈ సదస్సు కీలక వేదికగా నిలుస్తుందని అన్నారు.సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సాయిప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాశికంటి లక్ష్మీనారాయణ, వెంకటేష్, పోలా భూమయ్య, ఇంజమూరి హనుమండ్లు, మద్దెల ప్రదీప్, వేణుగోపాల్, గోవర్ధన గిరి, గోపీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి తాళం వేసి వెళ్లగా చోరీ

**5 తులాల బంగారం, 8 తులాల వెండి నగలు, నగదు అపహరణ**



**నారాయణఖేడ్, జూన్ 22:** ఖేడ్ పట్టణంలోని భూమయ్య కాలనీలో సోమవారం చోరీ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కాలనీకి చెందిన దుర్గయ్య కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంట్లో శు భకార్యానికి హాజరుకావడానికి ఆదివారం ఇంటికి తాళం వేసి వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా సామగ్రి చిందరవందరగా ఉండటంతో పాటు బీరువాలో ఉంచిన 5 తులాల బంగారు ఆభరణాలు, 8 తులాల వెండి నగలు, రూ.12 వేల నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం సభ్యులను రప్పించి ఆధారాలను సేకరించారు. స్థానిక సీఐ శ్రీనివాస్‌రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ తరగతుల ప్రారంభం.



**భైంసా జూన్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** మండల పరిధిలోని దేగాం గ్రామంలో ఉన్న ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ తరగతులను గ్రామ పంచాయతీ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి, మండల విద్యాధికారి సుభాష్ కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి మండల విద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ చిన్నారులకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించాము అని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శివాజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కొత్త తరగతుల ప్రారంభంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విధి నిర్వహణలో ప్రాణం కోల్పోయిన జిల్లారవాణాశాఖ అధికారి వెంకన్న మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 22:** సోమవారం విధి నిర్వహణలోనే ప్రాణం కోల్పోయిన జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మృతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భూపాలపల్లి శాసనసభ్యులు జీఎస్ఆర్ సంతాపం వ్యక్తం చేశారు. భూపాలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విధినిర్వహణలో ఉన్న మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకన్న మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. భూపాలపల్లి రవాణా శాఖ కార్యాలయం వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో టిప్పర్ ఢీకొనడంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరం అన్నారు. వెంకన్న మృతి పట్ల భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, విధినిర్వహణలో మృతిచెందినవెంకన్నకుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగాఅండగా ఉంటుందని అన్నారు.

# డ్రగ్స్ వద్దు.. భవిష్యత్తే ముద్దు

**ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ పిలుపు - నారాయణ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం**

**- డ్రగ్స్ దుష్పరిణామాలను వివరించిన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు**

**- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచన**



**ఓయూ క్యాంపస్, జూన్ 22 (మీడియా టుడే ప్రతినిధి):** యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాలు తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చినా జీవితాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. స్నేహితుల ఒత్తిడి, ఆసక్తి కారణంగా ఎవరూ డ్రగ్స్‌కు ఆకర్షితులు కావద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలు దెబ్బతినడంతో పాటు చదువు, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. డ్రగ్స్ అలవాటు వ్యసనంగా మారితే దాని నుంచి బయటపడటం కష్టమని, కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం నేరాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ చేపడుతున్న "డ్రగ్స్ వద్దు" ప్రచారంలో భాగంగా రూపొందించిన అవగాహన పోస్టర్ ద్వారా విద్యార్థులకు ముఖ్యమైన సందేశాలను వివరించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఎంచుకుని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. డ్రగ్స్ కలిగి ఉండటం, వినియోగించడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైన సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1908, డయల్ 100, నార్కోటిక్స్ హెల్ప్‌లైన్ 87126 97708, వాట్సాప్ నంబర్ 94906 66111లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ జయచందర్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**మేడ్చల్ కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) వినతి**

**అక్రిడిటేషన్ల విషయంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వం: కలెక్టర్ మను చౌదరి**

**. జీవో నెం.252 నిబంధనలతో అర్హులు నష్టపోకుండా చూడాలని విజ్ఞప్తి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (జూన్ 22):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్ గౌడ్ కోరారు. సోమవారం జిల్లా జర్నలిస్టుల ప్రతినిధుల బృందం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, జర్నలిస్టుల సమస్యలపై సమగ్రమైన వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా బాల్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ,... మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పూర్తిగా పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలతో విస్తరించి ఉన్న అర్బన్ జిల్లా కావడంతో ఇక్కడి ప్రజా సమస్యల తీవ్రత దృష్ట్యా ప్రధాన దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో ప్రతి మండలంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది విలేకరులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రస్తుతం అమలులో ఉన్న జీవో నెం.252 నిబంధనల ప్రకారం.. మండలానికి ఒకే అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేసే అవకాశం ఉండటంతో, సుదీర్ఘ కాలంగా వాస్తవంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పలువురు అర్హులైన జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన మీడియా సంస్థల నుంచి వచ్చిన సిఫార్సు లేఖలను నిశితంగా పరిశీలించి, జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్..**

జర్నలిస్టుల వినతిపై జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సానుకూలంగా స్పంది ంచారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో ఎవరికీ అన్యాయం జరగకుండా పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ప్రతినిధులు తీసుకొచ్చిన ప్రతిపాదనలను, క్షేత్రస్థాయి సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో చర్చించి అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్‌రాం రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పన్నాల బాల్‌రెడ్డి, పండుగ రామకృష్ణ, రామారావు, రవీందర్, సునీల్, శ్రీరాములు, రచ్చ శ్రీనివాస్, హనుమంత రెడ్డి, యూనియన్ జిల్లా నాయకులు భూపాల్,వివేకానంద రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ మను చౌదరి - కలెక్టరేట్‌లో ఆల్ పార్టీ సమావేశం**

**బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచన**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (జూన్ 22):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు చేరేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. ఈ ప్రక్రియను విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్‌ఏలు) పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డితో కలిసి నిర్వహించిన ఆల్ పార్టీ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేందుకు బీఎల్‌వోలు, బీఎల్‌ఏలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. వయస్సు ఆధారంగా గుర్తింపు పత్రాల సమర్పణ: ఎలక్టోరల్ జాబితాలో మ్యాపింగ్ కాని ఓటర్లు అవసరమైన ధ్రువపత్రాలను జత చేసి ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. 1987కు ముందు జన్మించిన వారు ఎస్ఎస్‌సీ, ఇంటర్ మెమో లేదా కుల ధ్రువీకరణ పత్రం వంటి గుర్తింపు పత్రాలు సమర్పించాలని తెలిపారు. 1987 నుంచి 2004 మధ్య జన్మించిన వారు తల్లి లేదా తండ్రి గుర్తింపు పత్రం, 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రులిద్దరి గుర్తింపు పత్రాల జిరాక్స్ కాపీలు జత చేయాలని వివరించారు. ఇప్పటికే మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు కేవలం ఫారంపై సంతకం చేసి అందజేస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డబుల్ ఓట్లపై ప్రత్యేక దృష్టి: రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓటు నమోదైన డబుల్ ఎన్‌రోల్‌మెంట్ ఓటర్లను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. వారి అభ్యర్థన మేరకు ఒకే చోట ఓటు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి బీఎల్‌వో రోజుకు కనీసం 30 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని, వాటిని పూర్తి చేసి తిరిగి అందించేందుకు వారం రోజుల గడువు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మంద సంజీవ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, ఎన్నికల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్ర కీలకం: ఉప్పల్ పోలీసులు

**- శ్రీ చైతన్య కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం**

**- విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరణ**

**- అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రచారం**



**ఉప్పల్, జూన్ 22 (మీడియా టుడే ప్రతినిధి):** మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్ర కీలకమని ఉప్పల్ పోలీసులు తెలిపారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ బాగాయత్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చినా జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు చదువు, భవిష్యత్తు అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. స్నేహితుల ఒత్తిడి లేదా ఆసక్తితో ఎవరూ డ్రగ్స్ వైపు వెళ్లవద్దని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఎంచుకునిమంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ డీసీపీ కె.ిరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ వెంకట రమణ, ఏసీపీ వై. వెంకట రెడ్డి, ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వై. రామలింగ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ. మాధవ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్22** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ వివరించారు. అదేవిధంగా గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అవసరమైన చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరగగా, గిరిజన సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేయాలని ఇరువురు అభిప్రాయపడ్డారు.

# అక్షరాలతో విద్య వ్యాపారం చేస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల

**పాఠశాలలోని పుస్తకాలు, బ్యాగ్స్ అమ్ముతున్న గదిని సీల్ చేసిన విద్యా అధికారులు**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 22**



సోమవారం రోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ముందు ధర్నాకు దిగారు. ఎలాంటి అనుమతి లేకుండా బుక్స్, యూనిఫామ్, అమ్ముతున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలను సీజ్ చేసి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... రాజన్న సిరిసిల్ల జిల్లాలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఏలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలు నడిపించటమే కాకుండా పుస్తకాలు , బ్యాగ్స్ అలాగే అధికంగా ఫీజులకు వసూలు చేస్తున్న పరిస్థితి అన్నారు. పాఠశాలలకు కనీసం ఆటస్థలం లేకుండా తరగతి గదులు ఇరుకుతో ఉన్న అధికారులు నిమ్మకునిరెత్తకుండ వ్యవహరించటం సరికాదని మండిపడ్డారు. విద్యార్థి సంఘాల ఆశించి వస్తారు అని ఉద్దేశించి మాట్లాడాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని అధికారులకు తెలుపగా విద్యా ఉన్నత అధికారులు వచ్చి పుస్తకాలు గదిని (సీజ్) చెయ్యటం జరిగింది. నీతులు చెప్తూ ధర్మం అంటూనే విద్యార్థుల డబ్బులు తీసుకుంటున్న పరిస్థితి ఉంది అన్నారు. పాఠశాలకు సంబంధించిన ప్రతి అనుమతులను ఉన్నత అధికారులు , డీ ఈ ఓ, ఎం ఈ ఓ, లు తెలియజేయాలన్నారు. ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలలో విద్యా వ్యాపారం చెయ్యటం, అలాగే కొన్ని కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు బుక్ స్టాల్ తో కుమ్మకై విద్యా వ్యాపారం చేస్తే ప్రత్యేక దాడులు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ జిల్లా నాయకులు పిణికాషి నాగరాజు, సాంకే వంశీలు పాల్గొన్నారు

# బెంబర్ లో ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఎగిరిపోయాయి పైకప్పు రేకులు

**తానూర్ జూన్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



సోమవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి బెంబర్ గ్రామానికి చెందిన బన్ సోడే గంగాధర్ నివాసం ఉంటున్న ఇల్లు పై కప్పు రేకులు ఎగిరిపోవడంతో కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురయ్యారు. బలమైన గాలుల కారణంగా రేకులు దూరంగా ఎగిరిపడి ఆస్తి నష్టం సంభవించింది,ఈ ఘటన సమయంలో ఇంట్లో ఉన్న వారు అప్రమత్తంగా బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న స్థానిక ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబానికి సహాయం అందించారు. అధికారులు నష్టాన్ని అంచనా వేసి అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిశీలించాలి : ప్రజావాణికి 160 ఫిర్యాదులు

**నిజామాబాదు జూన్22 (మీడియా టుడే ప్రతినిధి):**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 160 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంటేరు కొండల్ రెడ్డి నియామకం

**గజ్వేల్ జూన్ 22(మీడియా టు డే )**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వంటేరు కొండల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఒక ప్రకటనలో అధికారికంగా తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేస్తూ గజ్వేల్ పట్టణంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కొండల్ రెడ్డి నాయకత్వం దోహదపడుతుందని ఆంక్ష రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా రంజక పాలనను, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పార్టీ రాష్ట్ర పెద్దలకు, స్థానిక నాయకులకు వంటేరు కొండల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ చాటిన పూర్వ విద్యార్థి అక్షయ్ సందేశ కు ఘన సన్మానం గణపురం నేటి ధాత్రి



గణపురం మండల కేంద్ర ంలోఫ్రోబెల్ మోడల్ హై స్కూల్, గణపురంలో జేఈఈ అడ్వాన్స్డ్–2026లో అఖిల భారత స్థాయిలో ఏ ఐ ఆర్ 646వ ర్యాంకు సాధించి, ప్రతిష్టాత్మక ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు పొందిన పూర్వ విద్యార్థి అక్షయ్ సందేశ్ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అక్షయ్ సందేశ్, రాచర్ల రామకృష్ణ--రాధిక దంపతుల కుమారుడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ, కరస్పాండెంట్ పి. శివశంకర్, డైరెక్టర్లు ఎల్. యాదగిరి, ఎస్. జగన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ మాట్లాడుతూ, అక్షయ్ సందేశ్ సాధించిన విజయం అతని అంకితభావం, కఠోర శ్రమ, పట్టుదల క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. లక్ష్య సాధన కోసం నిరంతర కృషి చేస్తే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ అక్షయ్ ఆదర్శప్రాయుడని, అతని విజయగాథ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.కరస్పాండెంట్ పి. శివశంకర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచగలరని అక్షయ్ నిరూపించాడని కొనియాడారు. భవిష్యత్తులో అతను మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.డైరెక్టర్లు ఉపాధ్యాయులు అక్షయ్‌ను అభినందిస్తూ, అతని విజయాన్ని పాఠశాలకు గర్వకారణంగా పేర్కొన్నారు. అనంతరం అక్షయ్ సందేశ్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణ కలిగించేలా విజయవంతంగా నిర్వహించబడింది.

# మణుగూరు ప్రాంత మనుగడకు కీలక ప్రాజెక్టు

**40 ఏళ్ల భవిష్యత్తుకు బలమైన పునాది**

**“సేవ్ మణుగూరు” నినాదం కాదు... కాలానుగుణ అవసరం.**

**సేవ్ మణుగూరు.. అందరూ ఒక్కటవ్వాల్సిన సమయం వచ్చిందా..?**

**- డిప్‌సైడ్ బ్లాక్, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులపై మౌనం ఎందుకు..?**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 22(మీడియా టుడే):**

మణుగూరు ప్రాంత భవిష్యత్తు, వేలాది మంది కార్మికుల ఉపాధి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు జీవనాధారంగా నిలిచిన సింగరేణి ప్రాజెక్టుల కొనసాగింపుపై ఇప్పుడు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. పీకేఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలన్న డిమాండ్, మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అనుమతులు మంజూరు చేయాలన్న ఉద్యమం క్రమంగా ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటున్నప్పటికీ, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ఇతర కార్మిక సంఘాలు ఇప్పటివరకు స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే పీకేఓసీ డీప్‌సైడ్ ప్రాజెక్టులో 244.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, 40 సంవత్సరాల జీవితకాలం, 6.25 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి పెంపు ప్రతిపాదనలు ఉండగా, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు కూడా భవిష్యత్ ఉత్పత్తి, ఉపాధి అవకాశాల దృష్ట్యా కీలకంగా మారింది. ఈ రెండు ప్రాజెక్టులు మణుగూరు ప్రాంత ఆర్థిక, సామాజిక వ్యవస్థకు జీవనాడిగా నిలుస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.మౌనంగా అధికార పార్టీ.. స్పందన కోసం ఎదురుచూపులు..పీకేఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులకు అనుమతులు వేగవంతం చేయాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకత్వం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన వెలువడకపోవడం కార్మిక వర్గాల్లో చర్చకు దారితీసింది. ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇతర యూనియన్లు ఏ వైఖరి అవలంబిస్తాయి.. ?ఏఐటీయూసీ ఇప్పటికే “సేవ్ మణుగూరు” నినాదంతో ఉద్యమ బాట పట్టగా, మిగతా కార్మిక సంఘాలు కూడా ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఉత్పత్తి, రవాణా, సంక్షేమ అంశాలపై మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల ఉపాధి, కొత్త ప్రాజెక్టుల సాధన, ప్రాంత మనుగడ వంటి అంశాలపై కూడా అన్ని యూనియన్లు ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది.ఇది ఒక్క సంఘం పోరాటం కాదు.. ప్రాంత భవిష్యత్తు కోసం ఉద్యమం..మణుగూరు మనుగడకు సంబంధించిన ఈ అంశం కేవలం కార్మిక సంఘాల సమస్య మాత్రమే కాదని, వేలాది కుటుంబాల జీవనాధారానికి సంబంధించిన అంశమని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు, యువజన సంఘాలు, సామాజిక సంస్థలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.మరో ఇల్లందు.. మరో కొత్తగూడెం కాకూడదంటే..!.గతంలో గనుల ఉత్పత్తి తగ్గడం, కొత్త ప్రాజెక్ట్లు లేకపోవడం వల్ల ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులను మణుగూరు ఎదుర్కోకూడదంటే ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు గుర్తుచేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం సింగరేణి కార్మికులపైనే కాకుండా వ్యాపారులు, రవాణా రంగం, చిన్న చిన్న ఉపాధి రంగాలు, విద్యాసంస్థలు, వైద్య రంగం సహా మొత్తం ప్రాంత ఆర్థిక వ్యవస్థపై పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.‘మన బొగ్గు మనకే’ అనే నినాదం బలపడుతోంది.. .మణుగూరు ఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఇతర సంస్థలకు అప్పగిం చరాదనే డిమాండ్ బలపడుతోంది. 135 సంవత్సరాల అనుభవం కలిగిన సింగరేణి సంస్థ చేతుల్లోనే ఈ బొగ్గు సంపద ఉంటే స్థానికులకు ఉపాధి, ప్రాంతానికి అభివృద్ధి, రాష్ట్రానికి ఆదాయం లభిస్తుందని కార్మిక వర్గాలు, ప్రజా సంఘాలు అభిప్రాయ పడుతున్నాయి.సేవ్ మణుగూరు సాధ్యమవ్వాలంటే..?– పీకేఓసీ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరగాలి.– మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అవసరమైన పర్యావరణ, అటవీ అనుమతులను వేగవంతం చేయాలి.– అన్ని కార్మిక సంఘాలు ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలి.– రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఢిల్లీ స్థాయిలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి.– స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిం చాలి.– ప్రభావిత గ్రామాల పునరావాసం, పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన విధాఽాలు అమలు చేయాలి.– ప్రజా సంఘాలు, వ్యాపారవేత్తలు, మేధావులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలి.మణుగూరు కోసం ఎవరు ముందుకొస్తారు..?మణుగూరు భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తమవుతున్న ఈ సమయంలో రాజకీయ భేదాలు, సంఘాల మధ్య విభేదాలు పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వస్తారా..? అధికార పార్టీ నాయకత్వం స్పందిస్తుందా..? ఇతర కార్మిక సంఘాలు ఉద్యమంలో భాగమవుతాయా..? ప్రజా సంఘాలు, వ్యాపార వర్గాలు తమ గళాన్ని వినిపిస్తాయా..? అనే ప్రశ్నలకు సమాధానం రానున్న రోజుల్లో తేలనుంది. ఎందుకంటే...సింగరేణి ఉంటేనే మణుగూరు ఉంటుంది..మణుగూరు ఉంటేనే వేల కుటుంబాల భవిష్యత్తు ఉంటుంది..అందుకే “సేవ్ మణుగూరు” ఇప్పుడు ఒక నినాదం కాదు... కాలానుగుణ అవసరం.

# విధి నిర్వహణలోనే డీటీవో మృతి బాధాకరం

**- మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య.**

**భద్రాచలం,జూన్ 22( మీడియా టుడే):**



భూపాలపల్లి జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి (డీటీవో) ఎం. వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య సోమవారం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయం ఎదుట వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో అతివేగంగా వచ్చిన టిప్పర్ వాహనం వెంకన్నపై నుంచి దూసుకెళ్లడంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్న సమయంలోనే ఆయన ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు.ఇటీవలే బదిలీపై భూపాలపల్లికి వచ్చి నెల రోజులే గడవగా, విధి నిర్వహణలో ఉండగానే మృతి చెందడం మరింత బాధాకరమని అన్నారు. రవాణా శాఖలో క్రమశిక్షణ, అంకితభావంతో సేవలందించిన వెంకన్న మృతి శాఖకు తీరని లోటని పేర్కొన్నారు.మృతుడు వెంకన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది నాగేశ్వరరావు, భీముడు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాలపై అవగాహన సదస్సు



**కోదాడ, జూన్ 22 (మీడియా టుడే)–:**

ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో కార్యక్రమం ఏర్పాటు చేసి, అట్టి కార్యక్రమం ద్వారా డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, షీ టీమ్స్ పైన పోలీసు కళాబృందంతో అవగాహన కల్పించడం జరిగినది. షి టీమ్ ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, బాల్య వివాహాల నిర్మూలన పై, గంజాయి మత్తు పదార్థాలపై, షీ టీమ్స్ పై పటిష్టంగా పనిచేస్తున్నమని తెలిపారు. చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్శితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుశీల భాయి గారు,షి టీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్ సాయి జ్యోతి మరియు నాగేంద్ర బాబులు, పోలీస్ కళా బృందం ఇంచార్జ్ ఎల్లయ్య మరియు సభ్యులు గోపయ్య, సత్యం,చారి,కృష్ణ,గురు లింగం,నాగార్జున, పాఠశాల ఉపాధ్యాయనిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**జ్ఞాన నిలయాల్లో సరస్వతి దేవి కొలువుదీరడం శుభపరిణామం.**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**



**కోదాడ, జూన్, 22 (మీడియా టుడే)–:**

చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూపాఠశాలల్లో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పే ఆలయాలైన పాఠశాలల్లో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను, ఏకాగ్రతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని పిలుపునిచ్చారు.?ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ, పాఠశాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను, సభ్యులను ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఎంఈఓ సలీం షరీఫ్, ఓరుగంటి కిట్టు, స్థానిక కౌన్సిలర్ సైది బాబు, చెన్నకేశవరావు, పందిరి సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటరమణ, దేవరశెట్టి శంకర్రావు, సతీష్, సాయి, ప్రసాద్, ఓరుగంటి రమాదేవి, యధా రాణి, నాగలక్ష్మి, స్వాతి, సత్య, విజయలక్ష్మి,రంగారావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే
మంగళవారం, జూన్ 23, 2026

## ఆర్మీ ఉద్యోగం సాధించిన యువకుడికి విఠల్ రెడ్డి సన్మానం

భైంసా జూన్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:



భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన మహాగాం సంతోష్ యువకుడు కి భారత ఆర్మీలో ఉద్యోగం సాధించడంతో విఠల్ రెడ్డి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ యువత దేశ సేవకు ముందుకు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. కృషి, పట్టుదలతో ఆర్మీ ఉద్యోగాన్ని సాధించిన యువకుడు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. యువకుడి తల్లిదండ్రులను కూడా ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి, వారి ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలి

కోదాడ, జూన్ 22 (మీడియా టుడే)–:




పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడలో సోమవారం వరకు 100 అడ్మిషన్లు పూర్తయ్యాయని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి. సుశీలాబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రతి బాలిక బడిలో ఉండాలి. బాలిక విద్య కుటుంబానికి, సమాజానికి, దేశానికి వెలుగునిస్తుంది" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ గా తాండ కనకయ్య గౌడ్

మర్కుక్ జూన్ 22 మీడియా టుడే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ కు మరో కీలక పదవివరించింది. మర్కుక్, జగదేవపూర్, వర్గల్, ములుగు మండలల ఆత్మ కమిటీ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ చైర్మన్ గా పదవి వచ్చిన సందర్భంగా తాండ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మన్ గా పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి నాయకత్వానికి, ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామికి, డిసీసీ అధ్యక్షురాలు అంక్షరెడ్డికి, ముఖ్యంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## అన్నల కుంటాను సందర్శించిన మానాల మోహన్ రెడ్డి

నిజామాబాదు జూన్22 (మీడియా టుడే ప్రతినిధి):



పలువరుసగా పేపర్ లలో కథనాలకి స్పందించి కమ్మర్పల్లి మండలం డిసి తండా గ్రామంలో అన్నల కుంటను సందర్శించిన రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి దీనిపైన కచ్చితంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి కుంట అభివృద్ధి విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు వారి వెంట సర్పంచ్ మంజుల దేవేందర్ ఉప సర్పంచ్ నరేష్ గ్రామ అధ్యక్షుడు జరుకుల గంగాధర్ మా తండా పెద్దమనుషులు నందు గోవింద్ మా పాలకవర్గం సభ్యులు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడి హత్య కేసులో తల్లి ప్రియుడు అరెస్ట్

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూన్ 22




కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రెండేళ్ల బాలుడి హత్య కేసును పోలీసులు చేదించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి చక్రపాణి మాట్లాడుతూ బాలుడు తల్లి రంగా జ్యోతి, ఆమెతో వివాహేతర సంబంధం ఉన్న మొగిల్ల నవీన్ ను అరెస్టు చేశామని ఆయన తెలిపారు వీరికి బాలుడు అడ్డుగా ఉన్నాడని భావించి హత్య చేసినట్లు దర్యాప్తు తేలిందని, సిసి ఫుటేజ్, సాంకేతిక ఆధారాల ఆధారంగా కేసును చేదించిన పోలీసులు తదుపరి విచారణ కొనసాగుతున్నట్లు ఏసిపి తెలిపారు.

## వాహనాలు తనిఖీ చేస్తున్న డిటిఓ వెంకన్న ను ఢీ కొట్టిన టిప్పర్ అక్కడికక్కడే దుర్మరణం

భూపాలపల్లి మీడియా టుడే జూన్ 22 :



భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయం ముందు సోమవారం విధి నిర్వహణలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న పై టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారిగా పని చేసి 25 రోజుల క్రితమే బదిలీపై భూపాలపల్లి జిల్లాకు వచ్చినారు. ఆయన మృతి చెందడం తో రవాణా శాఖలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నాగారం చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణం

### చర్యలు తీసుకోవాలని ప్రజావాణి లో స్థానికుల వినతి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: నాగారం : జూన్ 22




అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో నాగారం వాసి బైరెడ్డి మల్లారెడ్డి ఫిర్యాదు చేశారు. నాగారం డివిజన్ రెవిన్యూ సర్వే నెంబర్ 332 అన్నారాయని చెరువు శిఖం భూమిలో గ్రామ కంఠం పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా గృహ నిర్మాణం చేపడుతున్నారన్నారు. చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణం కొనసాగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇదే విషయంపై గతంలో పిల్లర్ల గుంతలు త్రవ్వినప్పుడు కీసర మండల తహసీల్దార్ కీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఏలాంటి చర్యలు తీసుకోలేదని, మళ్ళీ యధావిధిగా పనులు నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల అండదండలతోనే నిర్మాణ పనులు సాగుతున్నాయని, తక్షణమే అట్టి నిర్మాణంపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

# మెదక్ జిల్లా టూరిజం హబ్ గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం పటిష్ట ప్రణాళిక

**- జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి 2.5 కోట్ల రూపాయలు కేటాయింపు**

**మెదక్ ఖిల్లాకు తక్షణ అవసరాల కోసం 57 లక్షలు మంజూరు**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 22
మెదక్ జిల్లాలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక జయకేతనం టూరిజం శాఖ ప్రధాన కార్యదర్శి ,మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి వాణి ప్రసాద్ జిల్లాలో ప్రజా పాలన విజయవంతంప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికతోప్రజల జీవితాల్లో గణనీయ మార్పు..ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో సక్సెస్ ఫుల్ మెదక్ జిల్లా ఖిల్లా ను పరిశీలించిన టూరిజం శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం లో భాగంగా మెదక్ జిల్లా సమీక్షా సమావేశం మెదక్ ఖిల్లా పై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.మెదక్ కిలకోటను సందర్శించిన టూరిజం ప్రజా ప్రధాన కార్యదర్శి గారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టూరిజం అభివృద్ధి ప్రణాళిక సుదీర్ఘంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా టూరిజం శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్ మాట్లాడుతూ...99 రోజులు 10 ప్రధాన అంశాల తో ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి ,గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు విజయవంతమైన కార్యాచరణపారదర్శక పరిపాలన వేగవంతమైన సేవలు.. సుస్థిర అభివృద్ధికి నూతన దిశగామెదక్ జిల్లా ముందు వరుసలో ఉంటుందన్నారు. 99 రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మెదక్ జిల్లాలో చారిత్రాత్మకంగా నిలిచిందన్నారు. ప్రజల జీవితాల్లో పెను మార్పులను తీసుకువచ్చిందని కొనియాడారు . గ్రామ గ్రామాన వార్డు మెంబర్ నుంచి శాసనసభ్యులు, మంత్రుల వరకు.. మరోపక్క పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు.. అందర్నీ భాగస్వామ్యం చేసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక. ఇంతకు మునుపెన్నడూ జరగని విధంగా ఈ కార్యక్రమం 99 రోజులపాటు మెదక్ జిల్లాలో నిరాటకంగా జరగడం విశేషంగా . అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చేసిందని వెల్లడించారు.. నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచింది. మెదక్ జిల్లా ఆదర్శంగా నిలిచిందన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజల సహకారంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక దిగ్విజయంగా పూర్తయింది. అని వెల్లడించారు. మెదక్ జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి దిశగా ముందుకు పోతుందని పర్యాటకులు ఆకర్షించే విధంగా ఖిలాను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.మెదక్ ఖిల్లా జిల్లాకు గర్వకారణం అని అన్నారుఖిల్లాలో వారసత్వ,సాంస్కృతిక అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని,మెదక్ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు.మెదక్ ఖిల్లా ను మరింత ప్రాచర్యంలోకి తెస్తామన్నారు. మెదక్ ఖిల్లాపై నిరంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఖిల్లా పై బాల బాలికలను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాల రూపొందించాలన్నారు. జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి 2.5 కోట్ల రూపాయలు కేటాయించామని, అవి టెండర్ స్టేజీలో ఉన్నాయన్నారు. మెదక్ ఖిల్లాకు తక్షణ అవసరాల కోసం 57 లక్షలు మంజూరు చేశామన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఇందులో భాగంగా టూరిజం ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ఖిల్లాకోటను సందర్శించడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో మెదక్ పర్యాటక ప్రాంత సర్వాంగ సుందరంగా తయారు కాబోతుందని వివరించారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక జిల్లాలో అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా వెల్లడించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆలైవ్ అరైవ్ కార్యక్రమాలు నిర్వహించామని, మూడు కంటి పరీక్షల క్యాంపులు, నాలుగు హెల్మెట్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కుపాదం

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

**నర్సంపల్లి శివారులో బొమ్మ--బొరుసు పై టాస్క్ ఫోర్స్ పోలీస్ల దాడి**

**ఐదుగురు అరెస్ట్.. రూ.20,796 నగదు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 22
మెదక్ జిల్లా నర్సింగి మండలం నర్సంపల్లి గ్రామ శివారులో బొమ్మ--బొరుసు జూదం నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.అరెస్టు చేసిన వారిలో కుమ్మరి లింగం, శ్రీరామ్ సతీష్, పెంజర్ల రాజేందర్, దేవసోత్ దశరథ్, చాకలి వెంకటేష్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.20,796 నగదుతో పాటు 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నవీన్ రెడ్డి, గుగులోత్ రాజ్ నాయక్ పరారీలో ఉన్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో జూదం, పేకాట, బొమ్మ--బొరుసు, కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్22
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమానికి సంబంధించి జిల్లా ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశానికి సిద్ధంగా ఉండాలన్నారు. శాఖలవారిగా చేపట్టిన కార్యక్రమాలు, సక్సెస్ స్టోరీలు, నివేదికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించి "నషా ముక్త్ భారత్ అభియాన్" గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య అందిస్తున్నం

### ఎంఇఓ మహాదేవ రెడ్డి



**మీడియా టుడే,జూన్ 22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన ఎంఇఓ మహాదేవరెడ్డి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య విద్యార్థులకు అందిస్తూ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ప్రభుత్వం అందిస్తుంది. మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే భోధన ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసులు చేస్తూ విద్యార్థుల తల్లితండ్రులను ఇబ్బంది పెట్టె ప్రైవేట్ పాఠశాలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని వారు తెలిపారు.సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ మూత పడ్డ పాఠశాల మళ్ళీ పూర్వ వైభవం తేవడానికి నేను ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి చాలా శ్రమించాం విద్యార్థులకు మంచి విద్య అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు.అనంతరం ఎంఇఓ మహాదేవ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వార్డు మెంబర్లు తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వట్టిపల్లిలో గ్రామాభివృద్ధికి బాలవికాస్ ముందడు

జగదేవ్ పూర్ : జూన్ 22 ,(మీడియా టుడే)

జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో బాలవికాస్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం సర్పంచ్ చింతల విద్యాధర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ మేనేజర్ మంజుల రెడ్డి, కోఆర్డినేటర్లు సభ్యులు, ఉపసర్పంచ్ నాగరాజు పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.
గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు విద్య, ఆరోగ్యం, తాగునీరు, మహిళా సాధికారత, పరిశుభ్రత, సమస్యల పరిష్కారం, యువజన అభివృద్ధి, రైతు సంక్షేమం తదితర అంశాలపై మొత్తం 8 కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీల అధ్యక్షులు కలిసి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా పిట్టల సత్యనారాయణను, ఉపాధ్యక్షుడిగా సల్లూరి కనకయ్యను, కార్యదర్శిగా రామ్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ సమగ్రాభివృద్ధికి కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి శైలేష్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల చైర్మన్, గ్రామ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు



మీడియా టుడే, జూన్22/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలోని ప్రాచీన,చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి కలిసి దర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రికి, ప్రజా ప్రతినిధులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే ఉన్న వీరనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించి ఆ ఆలయానికి పూర్వ వైభవం తీసుకుని రావాలని మంత్రిని కోరారు. వారు ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆలయ అభివృద్ధి అవసరాలపై అధికారులతో చర్చించారు.దర్శనం అనంతరం నిర్వహించిన సమావేశంలో కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయాన్ని రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాల సుందరీకరణ, రహదారి సౌకర్యాల మెరుగుదల, పార్కింగ్, విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయాలు, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

# జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## సమావేశంలో మాట్లాడుతున్న సోనీబాల దేవి, కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్, జూన్ 22

జిల్లా లో క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిం చి తగు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(ఎస్ఏటీజీ) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీబాల దేవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవ న సమావేశ మందిరంలో కలెక్టర్ కె హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణిలతో కలిసి అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సోనీబాల దేవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధి కార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో క్రీడారంగంతో పాటు మైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ క్రీడా మైదానం కోసం కేటాయించిన స్థలాన్ని మైదానం అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పన, కౌటాల మండల కేంద్రంలోని మినీ స్టేడియం అభివృద్ధి కి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. కలెక్టర్ హరిత మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. అంతకు ముందు కలెక్టరేట్‌కు వచ్చిన సోనీబాల దేవికి కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికా రు. కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సేవ ల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, క్రీడా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రతిపాదనలు పంపించండి...సిఫాబాద్‌రూరల్: ప్రభుత్వం విద్యారంగం తో పాటు క్రీడారంగం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, ఈక్రమంలో జిల్లాలో అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలు సమ ర్పించాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీబాల దేవి అన్నారు. సోమవా రం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ లో గల క్రీడా మైదా నాన్ని



సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో క్రీడారంగం అభివృద్ధికి చర్యలు తీసుకుంటా మని తెలిపారు. 400 మీటర్ల వాకింగ్ ట్రాక్, వాలీబాల్, ఫుట్‌బాల్‌కు, క్రీడా మైదానం ప్రహ రీ, అభివృద్ధి, మరమ్మతు చర్యలకు సంబంధిం చిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.గిరిజన సంక్షేమ బాలికల క్రీడా పాఠశాలను సందర్శించి పీడీ, పీఈటీలు, శిక్షకులతో మాట్లా డారు. విద్యార్థులకు క్రీడల్లో సరైన తర్ఫీదు అందించాలని సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీలలో విజేతులుగా నిలిచిన విద్యార్థులు, శిక్షణ ఇచ్చిన పీడీ, పీటీలను అభినందించారు. ఆమె వెంట జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రోల్‌మోడల్ లక్షెట్టిపేట ఆసుపత్రి

## ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



లక్షెట్టిపేట, జూన్ 22(: రాష్ట్రంలో రోల్‌మోడల్ మన లక్షెట్టిపేట ప్రభుత్వ 30పడకల ఆసుపత్రి అని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు అన్నారు. సోమవారం లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ ఆ సుత్రిని సందర్శించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసి న విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజ లకు కార్పొరేటు తరహాలో వైద్యం అందించాలన్నదే లక్ష్యంగా ఈ ఆసు పత్రి నిర్మాణం చేపట్టామన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఆసుపత్రిలో సం వత్సరానికి సుమారు 25వేల మందికి కూడా వైద్య సేవలు అంద లేదని ఈఆసుపత్రి నిర్మించి కేవలం 10నెలల్లోనే 65మందికి పైగా వైద్య సేవ లు అందడం గొప్ప విషయం అన్నారు. వైద్య సేవలందించే సిబ్బం దిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఆసుపత్రిని ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చ ర్యలు తప్పవన్నారు. అదే విధంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ను అడ్డుకుంటే సహించేది లేదని పట్టణంలో కొంతమంది వ్యా పారుల అవినీతి మొత్తం బయటకు తీస్తానని హెచ్చరించారు. రెండు రోజుల్లో రోడ్డు వెడల్పు పనులను మున్సిపల్ అధికారులు మొదలు పెట్టాలని అడ్డు ఉన్న ప్రతీది తొలగించాలని యజమానులకు ఇచ్చిన గడువు ముగిసిందన్నారు. ఇటిక్యాల నుంచిపాత బస్టాండ్ వరకు కూడా ఉన్న యజమానులు ఇచ్చిన కొలతల ప్రకారం తొలగించుకునేందుకు మరో అవకాశం ఇస్తున్నానన్నారు. రోడ్డు వెడెల్పులో నష్టపోతున్న పేదలను ఏదో ఒక రూపకంగా తప్పకుండా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇ చ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలినర్సయ్య, తహసీల్దార్ దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, ఆసుపత్రి సూపరిండెంట్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి రాజేశ్వరివెంకటస్వామి, వైద్యులు సురేష్, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షాహెద్‌ఆలీ, మండల అధ్యక్షుడు నలి మెల రాజు, ఎఎంసీ చైర్మన్ ప్రేమ్‌చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, ఆర్జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు డు గడ్డం త్రిమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ నిధులను బయ్యారం, జగ్గు తండా తదితర పంచాయతీలకు పెట్టకపోవడం పక్షపాత వైఖరికి నిదర్శనం

## . సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు దీపికకు వినతిపత్రం



బయ్యారం జూన్ 22

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో కూలీలు చేసిన పనికి వచ్చిన మొత్తం వేతనాల్లో 40% వరకు సిసి రోడ్లు, కల్వర్టులకు కేటాయించే పథకంలో భాగంగా బయ్యారం మండలానికి రెండు కోట్ల 20 లక్షల నిధులు కేటాయించగా వాటిలో మేజర్ పంచాయతీ అయిన బయ్యారంతో పాటు జగ్గుతండ, నామాలపాడు, కాచనపల్లి తదితర గ్రామపంచాయతీలకు ఒక్క పని కూడా కేటాయించక పోవడం ఎమ్మెల్యే పక్షపాత వైఖరికి నిదర్శనమని సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ప్రతినిధి బృందం ఈ మేరకు బయ్యారం ఎంపీడీవో కు మెమోరాండం సమర్పించింది. తక్షణమే బయ్యారం పంచాయతీతో సహా వివిధ పంచాయతీల్లో చేసిన పనికి సరిపడా మెటీరియల్ కాంపోనెంటు నిధులను ఆయా పంచాయతీలలో సిసి రోడ్లకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తుడుం వీరభద్రం మాట్లాడుతూ బయ్యారం, జగ్గుతండ లలో రోజుకు 1100 మంది కూలీలు ఈజీఎస్ పనులకు వెళుతుంటారని, వారు చేసిన పనికి సంవత్సరానికి సుమారు కోటి రూపాయలు వేతనాలు వస్తాయని, వాటిలో కనీసం 60 లక్షలకు తగ్గకుండా ఈ పంచాయతీలకు కేటాయించాల్సి ఉంటుందన్నారు. కాగా ఎమ్మెల్యే వీటికి ఒక్క పని కూడా కేటాయించకుండా తమకు ఇష్టమైన పంచాయితీలకు మాత్రమే ఎక్కువ పనులు మళ్ళించారని విమర్శించారు. 100 మంది కూలీలు కూడా ఈజిఎస్ పనులకు వెళ్లని చిన్న పంచాయతీలలో మూడు,నాలుగు పనులను కేటాయించారని, ఇలాంటి పక్షపాత వైఖరి వలన ఎక్కువమందితో ఈజీఎస్ పనులు చేయించిన గ్రామపంచాయతీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులను ఏ ప్రాతిపదికన గ్రామపంచాయతీలకు కేటాయించారో ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఏకపక్షపాలన సాగిస్తున్నదని, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వీరభద్రం ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా కేటాయిస్తున్నారని, ఇప్పుడు ఈజీఎస్ పనులలో కూడా పక్షపాతంతో వ్యవహరిస్తూ ఇష్టమైన ప్రాంతాలకు నిధులు మళ్ళిస్తున్నారని ఆయన అన్నారు. కూలీలతో పనులు చేయించాలని ఒత్తిడి పెట్టే అధికారులు నిధులు కేటాయించే సందర్భంలో ఎందుకు మాట్లాడటం లేదని, పనులు చేసేది ఒకరైతే లాభపడేది మరొకరు అవుతున్నారని ఆయన అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ నిధుల కేటాయింపులు జరిగిన అన్యాయాన్ని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సరిచేయాలని, బయ్యారం జగ్గు తండా తో సహా మినహాయించబడిన గ్రామపంచాయతీలు అన్నిటికీ అక్కడ జరిగిన పనుల ఆధారంగా నిధులు కేటాయించాలని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేతగాని రాకేష్, ఏపూరి వీరభద్రం, కొదుమూరి నాగేశ్వరరావు, బీరెడ్డి సంగయ్య, రెడ్డిమల్ల విశ్వనాథం, ఊకె శేషు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై అవగాహన



రాయికల్-మీడియా టుడే-జూన్ 22:

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థినులకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్‌రావు, ఎంఈఓ శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఎలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వడంతో పాటు 1908 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, గంగాజమున, నాగరాజు, పద్మజ, తిరుమల, వనిత, శ్రీకాంత్, గంగాధర్, పోలీస్ కళాబృందం సభ్యులు కమల్, ఇస్లావత్, గడ్డం రమేష్, హనుమంత్, సతీష్, సత్తయ్య, లక్ష్మణ్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- పోక్సో కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు కీలక తీర్పు
- రూ.1000 జరిమానా విధించిన న్యాయస్థానం
- పోలీసుల పర్యవేక్షణలో పకడ్బందీగా దర్యాప్తు



ఉప్పల్, జూన్ 22 (మీడియా టుడే ప్రతినిధి):

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడింది. ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో 2024లో నమోదైన క్రైమ్ నంబర్ 18/2024 కేసులో ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి, రేప్ అండ్ పోక్సో కోర్టు, నేరెడ్‌మెట్ న్యాయస్థానం నిందితుడికి జీవితకాల శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.పోలీసుల వివరాల ప్రకారం.. మారుతి టింబర్ డిపో, న్యూ పద్మావతి నగర్, ఉప్పల్‌కు చెందిన షేక్ సదక్ (62)పై బాలికపై అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో భారతీయ శిక్షాస్మృతి 363, 376(2)(కే) సెక్షన్లు, అలాగే పోక్సో చట్టంలోని 5, 6 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు దర్యాప్తును అప్పటి మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. ఎలక్షన్ రెడ్డి, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మద కుమార్ నిర్వహించారు. కోర్టు కానిస్టేబుల్ టి. సంతోష్ కుమార్, కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో కేసు విచారణ వేగవంతంగా కొనసాగి నిందితుడికి శిక్ష ఖరారైంది.ఉప్పల్ డీసీపీ, ఉప్పల్ ఏసీపీ, ఉప్పల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు, కోర్టు ప్రక్రియలు సమర్థవంతంగా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# చెట్ల కొమ్మల తొలగింపు

**నిర్వహణ పనులతో విద్యుత్ సరఫరా నిలిపివేత**

**మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం**

**నాచారం, స్నేహపురి ఫీడర్లలో పనులు**

**వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి**

ఉప్పల్, జూన్ 22 (మీడియా టుడే ప్రతినిధి):

విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కారణంగా మంగళవారం (23-06-2026) ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. హబ్సిగూడ విద్యుత్ శాఖ అధికారులు ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.33/11 కేవీ ఐఐసీటీ విద్యుత్ ఉపకేంద్రం నుంచి సరఫరా అయ్యే 11 కేవీ నాచారం ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.ఈ అంతరాయం హబ్సిగూడ మెయిన్ రోడ్ (ఎస్ఆర్ కాంప్లెక్స్ వరకు), స్ట్రీట్ నంబర్ 1, 2 కాకతీయ నగర్, పి అండ్ టీ కాలనీ, హరిజన బస్తీ తదితర ప్రాంతాలపై ప్రభావం చూపనుంది.అలాగే అదే ఉపకేంద్రం నుంచి సరఫరా అయ్యే 11 కేవీ స్నేహపురి ఫీడర్‌లో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.స్నేహపురి, శ్రీనగర్ కాలనీ, భవానీ నగర్ స్ట్రీట్ నంబర్ 3, 4, 5, వీఎస్‌టీ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు.నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని హబ్సిగూడ విద్యుత్ శాఖ అధికారులువి. వి. గణేష్ ఏఈ/ఆపరేషన్, హబ్సిగూడ టీజీఎస్‌పీడీసీఎల్ కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలకు శిక్షణ కార్యక్రమం



మరిపెడ,జూన్22( : భారత ఎన్నికల సంఘం చేపట్టనున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సోమవారం మరిపెడ ఆడిటోరియంలో బూత్ లెవెల్ అధికారులు,బూత్ లెవెల్ అసిస్టెంట్లు కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఈఆర్వో,మరిపెడ తహసీల్దార్ ముఖ్య అతిథులుగా హాజరై,ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు కృషి చేయాలని కోరారు.శిక్షణ అధికారిగా మండల రిసోర్స్ పర్సన్ యాదగిరి పాల్గొని,ఎస్ఐఆర్ ప్రక్రియ,ఇంటింటి సర్వే నిర్వహణ, ఫారాల స్వీకరణ,ఓటర్ల వివరాల ధృవీకరణ,అభ్యంతరాలు-క్లెయిమ్‌ల పరిశీలన తదితర అంశాలపై బీఎల్‌ఓలు,బీఎల్‌ఏలకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు,జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని వివరించారు. ప్రజలు బీఎల్‌ఓలు ఇంటికి వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించాలని,ఆధార్‌తో పాటు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితాపై ఏవైనా సందేహాలు ఉంటే 1950 టోల్‌ఫ్రీనంబర్‌కుసంప్రదించాలని అధికారులు తెలిపారు. ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.